ఈనాడు
అనంతపురం
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

మెప్పించు వారెవ్వరు!

- మూడు డీఎస్పీ స్థానాలకు త్వరలో పోస్టింగ్
- ఆయా వర్గాలను ఒప్పిస్తేనే అవకాశం



ఈనాడు - అనంతపురం: జిల్లాలో కొద్ది రోజుల కిందట పలువురు డీఎస్పీల బదిలీలు జరిగాయి. ఈ తరుణంలో త్వరలో మరికొందరికి స్థానచలనం తథ్యం. దీంతో ఖాళీగా ఉన్న, ఖాళీ కానున్న స్థానాల్లో పోస్టింగ్‌ల కోసం కొందరు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిలో మూడు కీలకమైన సబ్‌డివిజన్లు ఉండటంతో ఇక్కడ ఎవరికి పోస్టింగ్ దక్కుతుందనేది ఆసక్తిగా మారింది.

జిల్లాలో త్వరలో కనీసం మూడు సబ్‌డివిజన్లలో డీఎస్పీలుగా కొత్తవారు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల బదిలీల సమయంలో ధర్మవరం, కదిరి డీఎస్పీలు బదిలీ అయ్యారు. అయితే వారి స్థానంలో ఎవరినీ నియమించలేదు. ఇందుకు కారణం ఆయా సబ్‌డివిజన్లలో నెలకొన్న రాజకీయ పరిస్థితులే అని తెలుస్తోంది. అక్కడ కొందరు నాయకుల మధ్య ఆధిపత్యపోరు, విభేదాలు ఉండటంతో వారిని మెప్పించగలిగే వారి కోసం చూస్తున్నారు. ఈక్రమంలోనే పలువురు ఆశావహులు ఆయా స్థానాల కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో జిల్లాలో పనిచేసినవారితోపాటు, ఇతర జిల్లాల్లో ఉన్నవారు కూడా ఇక్కడి పోస్టింగ్ కోసం పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా స్థానిక నాయకుల నుంచి అభ్యంతరాలు లేకుండా చూసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

వారు అంగీకరిస్తేనే..

జిల్లాలో ప్రస్తుతం ధర్మవరం, కదిరి డీఎస్పీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ధర్మవరం సబ్ డివిజన్‌లో ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల పరిధి ఉంది. ఇక్కడ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యే సూర్యనారాయణ ఆశీస్సులు తప్పక ఉండాలి. అయితే ఇక్కడ పోస్టింగ్ కోసం జిల్లాలోని ఓ విభాగం ఉన్న డీఎస్పీ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇద్దరు పెద్దల మిగతా 15లో

ఎవరూ తగ్గరే..

- గోరంట్లలో నీరు-చెట్టు పనులకు గ్రహణం
- రూ.5.3 కోట్ల పనులు మంజూరైనా నిస్తేజం
- ఎంపీ, ఎమ్మెల్యే మధ్య తీవ్ర విభేదాలే కారణం

ప్రగతికి ఒప్పరే!

ఈనాడు - అనంతపురం



"ఎక్కడైనా ప్రగతి పనులు దండిగా రావాలనీ.. పుష్కలంగా నిధులు మంజూరు చేయించుకోవాలని ప్రజాప్రతినిధులు పోటీపడతారు. పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి నిధులు సద్వినియోగం చేసుకోవాలని చొరవ చూపుతారు. తద్వారా ఎక్కువ మందికి మేలు జరగాలని తాపత్రయపడతారు. కానీ.. ఆ మండలంలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. పనులు మంజూరైనా, నిధులు వచ్చేసినా సరే ఆ పనులు చేయనివ్వకుండా ఒకరికొకరు అడ్డుకొనే యత్నం చేస్తున్నారు. ఎంతకాలమైనా వాటికి పరిష్కారం చేసే దిశగా ఆలోచించరు. ఒకరికొకరు తమ ఆధిపత్యాన్ని చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదీ గోరంట్లలో జరుగుతున్న తంతు."

హిందూపురం పార్లమెంట్ స్థానం పరిధిలోనూ, పెనుకొండ అసెంబ్లీ స్థానంలోని మండలమైన పెనుకొండలో ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య ఆధిపత్యపోరు తీవ్రంగా ఉంది. జిల్లాలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆధిపత్య ధోరణి వదిలి, కలిసి పనిచేయాలని అధినేత చంద్రబాబు పదేపదే తలంటినా సరే కొందరిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఇందుకు ఉదాహరణే గోరంట్ల మండలంలో జరుగుతున్న పనుల వ్యవహారం. ఇక్కడ పలు ప్రభుత్వ పథకాలకు సంబంధించి పనుల మిగతా 7లో



హెచ్చెల్సీ కాలువ (పాతచిత్రం)

22న హెచ్చెల్సీకి నీరు విడుదల

- 500 క్యూసెక్కులతో ప్రారంభం
- నేరుగా ఎంపీఆర్‌లో నిల్వ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఎట్టకేలకు తుంగభద్ర ఎగువ కాలువకు(హెచ్చెల్సీ) నీరు విడుదల కానుంది. ఈ నెల 22న నీటి విడుదలకు జిల్లా అధికార యంత్రాంగం సమ్మతించింది. తుంగభద్ర మండలి(టీబీ) అధికారులతో ఇక్కడి కలెక్టర్ వీరపాండియన్ మాట్లాడారు. 22 నుంచి నీటిని విడుదల చేసేందుకు అధికారికంగా నిర్ణయించారు. ఈ విషయాన్ని హెచ్చెల్సీ పర్యవేక్షక ఇంజినీరు(ఎస్ఈ) టీవీ శేషగిరిరావు ధ్రువీకరించారు. తొలుత 500 క్యూసెక్కుల నీరును విడుదల చేస్తారు. మరో రెండు రోజుల్లో మిగతా 7లో

పురంలో భజనమందిరం కూల్చివేత



ధ్వంసమైన భజన మందిరం

● కన్యకాపరమేశ్వరి విగ్రహం ధ్వంసం, అపహరణ ● ఆర్యవైశ్యుల ఆందోళన

బాలాజినగర్(హిందూపురం అర్బన్),న్యూస్‌టుడే: హిందూపురంలో భజనమందిరాన్ని కూల్చివేసి విగ్రహాన్ని అపహరించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు... పట్టణంలోని బాలాజీనగర్‌లో 396-3సి సర్వేనంబరులో టి.చంద్రశేఖర్‌కు చెందిన 15 సెంట్ల భూమి ఉంది. ఆయన ఆ స్థలాన్ని మేళాపురానికి చెందిన ఆర్యవైశ్య సంఘానికి దానంగా అందించారు. ఆయన మృతి చెందటంతో ఆర్యవైశ్య సంఘం స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. అందులో కొంతభాగం, కాలువ సమీపంలోని పోరంబోకు స్థలంలో కొంతభాగంలో పదేళ్ల కిందట సిమెంటు రేకుల షెడ్డు వేసుకొన్నారు. భజనలు, కన్యకాపరమేశ్వరి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తూ వచ్చారు. ఇటీవల తాడిపత్రికి చెందిన ఆదినారాయణరెడ్డి ఈ స్థలం తమదని, ఫజులు రెహమాన్ వద్ద కొన్నామని అడ్డుతగులుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని వ్యక్తులు ప్రొక్లెయినర్‌తో భజనమందిరం కూల్చివేసి కన్యకాపరమేశ్వరి విగ్రహాన్ని ధ్వంసం చేసి తీసుకెళ్లిపోయారు. ఈ విషయం శనివారం ఉదయం పట్టణంలో కలకలం సృష్టించింది. ఆర్యవైశ్యులు పట్టణంలో నిరసనకు దిగి అంబేడ్కర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. కారకులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, దాసాగంగాధర్, సందేష్, బైసానిరామప్రసాద్, శివకుమార్, వరప్రసాద్, ఆదర్శకుమార్, సుబ్రమణ్యం, మేళాపురం ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం తదితరులు పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్‌కు పిర్యాదు చేశారు. కన్యకాపరమేశ్వరి విగ్రహం స్థానంలో శనివారం సాయంత్రం వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, హిందూసురక్షా సేవా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పట్టణంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.



ఆర్యవైశ్యుల నిరసన ప్రదర్శన

ఎంబీఏ విద్యార్థిని అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పుష్పలత రెండు రోజులుగా కనిపించడం లేదని, ఆమె భర్త వీరాంజనేయులు అనంత గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం వడ్డుపల్లి గ్రామానికి చెందిన పుష్పలత సీఆర్ఐటీ కళాశాలలో ఎంబీఏ చదువుతోంది. ఈనెల 19వ తేదీ ఉదయం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

తాడింగిపల్లి (రొద్దం), న్యూస్‌టుడే: మండలంలోని తాడింగిపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం వెంకట లక్ష్మమ్మ(70) ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్థులు, పోలీసుల వివరాల మేరకు.. వెంకట లక్ష్మమ్మ ఒంటరిగా జీవించేవారు. ఇటీవల ఆమె ఇంట్లో ప్రమాదవశాత్తు మంచం నుంచి కింద పడటంతో వెన్నెముకకు బలమైన గాయాలు అయ్యాయి. కనీస సౌకర్యాలు కరవైన ఆమె మనస్థాపంతో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని కుణుతూరు గ్రామానికి చెందిన మాధవరెడ్డి (38) అనే వ్యక్తి శనివారం ఇంట్లో అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. ధర్మవరం రైల్వేస్టేషన్‌లో మాధవరెడ్డి వెండర్‌గా పనిచేసేవారు. మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవారని స్థానికులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ధర్మవరం నుంచి కుణుతూరు గ్రామానికి వెళ్లిన మాధవరెడ్డి ఇంట్లోనే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతిపై ధర్మవరం గ్రామీణ పోలీసులు ఆరా తీశారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని గ్రామీణ పోలీసులు పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

పామిడి, న్యూస్‌టుడే: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం సాయంత్రం స్థానిక పోలీసులకు లభ్యమైన సంఘటన స్థానిక పామిడి రైల్వేస్టేషన్ సమీపాన చోటుచేసుకుంది. పామిడి రైల్వే స్టేషన్ సమీపాన సపోటా తోటలో ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు గొర్రెల కాపారుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని జమేదార్ వేణుగోపాల్ తెలిపారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా మృతదేహం సమీపాన విషగుళికల డబ్బా లభ్యమైందన్నారు. మృతుడికి 50 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని.. తెల్లపంచె, తెల్ల చొక్కా ధరించి ఉన్నాడన్నారు. కుడి చేతిపై చంద్రశేఖరరెడ్డి అని పచ్చబొట్టు వేయించుకున్నాడన్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పామిడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జమేదార్ వివరించారు.



మృతదేహం

జూదరుల అరెస్టు

అనంత నేరవార్తలు: పేకాట స్థావరాలపై ఒకటో పట్టణ సీఐ సాయిప్రసాద్ సిబ్బందితో పాటు వెళ్లి శనివారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6,500 స్వాధీనం చేసుకున్నారు. మట్కా రాస్తున్న ఇద్దరు బీటర్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.1260 నగదు స్వాధీనం చేసుకున్నారు.

బాలింత మృతిపై విచారణ

సీఎం కార్యాలయం ఆరా

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రసూతి విభాగం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ బాలింత మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం ఆరా తీసింది. అసలు ఏం జరిగిందన్న దానిపై సమగ్ర నివేదిక పంపాలంటూ ఇక్కడి ఆస్పత్రి యంత్రాంగాన్ని ఆదేశించింది. ఇదే క్రమంలోనే అమరావతి నాలెడ్జ్ కేంద్రం(కేసీసీ) నుంచి కూడా వివరణ కోరారు. మరో వైపు కలెక్టర్ వీరపాండియన్ సంజాయిషీ అడిగారు. ఇలా అన్ని వైపుల నుంచి ఆరా తీయడంతో ఆస్పత్రి యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. విడపనకల్లు మండలం గడేకల్లుకు చెందిన రాజేశ్వరి ప్రసవం కోసం ఈనెల 12న ఆస్పత్రిలో చేరింది. అదే రోజు సిజేరియన్ చేశారు. పేగుకు రంధ్రం ఏర్పడటంతో ఆ బాలింత ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. రెండోసారి మళ్లీ శస్త్రచికిత్స చేశారు. అయినా ఆ బాలింత బతకలేదు. ఈ వ్యవహారంపై 17న 'వైద్యుల నిర్లక్ష్యం', 19న 'ఆ బాలింత... చనిపోయింది' అన్న శీర్షికన కథనాలను 'ఈనాడు' ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనాలపై సీఎం కార్యాలయం, కేసీసీ, కలెక్టర్ స్పందించారు. అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్ ఆగమేఘాలపై ద్విసభ్య విచారణకు ఆదేశించారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ లలిత, డాక్టర్ శ్రీనివాస్ శౌరిలతో కూడిన వైద్యులతో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. సమగ్ర విచారణ చేసి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలంటూ వైద్య పర్యవేక్షకుడు సూచించారు. అలాగే ఆస్పత్రి స్త్రీవ్యాధుల వైద్య విభాగం ప్రొఫెసర్లు షంషాద్‌బేగం, సంధ్యలను పిలిపించి మాట్లాడారు. కొందరు వైద్యులు బాధ్యత లేకుండా పని చేస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండటం ఏమిటని నిలదీశారు. కొందరు నర్సులు కూడా జవాబుదారీగా ఉండటం లేదన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

మహిళ హత్యకేసులో నిందితుడి అరెస్టు

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ మహిళను తన గదికి రప్పించుకుని హత్య చేసి పరారైన దుండగుడిని యశ్వంతపుర పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన గుబ్బి నివాసి మంజునాథ్(27)ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 11న రాత్రి అనంతపురం జిల్లా హిందూపురం నివాసి అనిత అలియాస్ హనుమక్క హత్యకు గురైన విషయం తెల్సిందే. ఆ రోజు రాత్రి ఆమెను దుండగుడు తన గదికి రప్పించుకున్నాడు. ఆమెతో గొడవ పడి కత్తితో పొడిచి పరారయ్యాడు. హత్య జరిగిన రెండు రోజుల తరువాత ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. హోటల్‌లో పని చేసే అనిత ఇటీవల వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, కలిసినప్పుడల్లా నగదు కోసం పీడిస్తుండటం భరించలేక హత్య చేసినట్లు దుండగుడు విచారణలో తెలిపాడని పోలీసులు పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

వ్యక్తి దుర్మరణం

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి ఆటోనగర్ సమీపంలో డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిపై చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్సై రామకృష్ణారెడ్డి వివరాల మేరకు.. గుర్తుతెలియని వ్యక్తి(35) మద్యం మత్తులో రహదారిపై నిద్రించాడు. ఈక్రమంలో గుర్తు తెలియని వాహనం అతడి మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదు. వీఆర్వో చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవ పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి గోధుమ రంగు చొక్కా, ప్యాంటు ధరించాడు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

పాఠశాలలో పేలుడు...విద్యార్థికి గాయాలు

పెడపల్లి(పుట్టపర్తిగ్రామీణం)న్యూస్‌టుడే: తరగతి గదిలో ఉన్న పళంగా పేలుడు సంభవించింది. దీనిపై పోలీసులు, ఎంఈవో, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు. పెడపల్లి ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదివే నాగేంద్రనాయక్ ఈ ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విద్యార్థి పుస్తకాల సంచితో పాఠశాలకు వచ్చాడు. ఉదయం 9.10 గంటలకు ప్రార్థన ముగిశాక తరగతి గదిలోకి అందరితోపాటు వెళ్లాడు. హెచ్ఎం గోపాల్‌నాయక్ హాజరు తీసుకుంటుండగా గదిలో శబ్దం వినిపించింది. చూస్తే నాగేంద్రనాయక్ గాయాలు, రక్తంతో కనిపించాడు. పరిశీలిస్తే అతను కూర్చున్న స్థలంలో టీవీ రిమోట్‌కు ఉపయోగించే చిన్నపాటి బ్యాటరీ, రెండు మూడు చిన్నచిన్న ఇనుప ముక్కలు లభించాయి. ప్రమాదంలో మరో విద్యార్థి అరవింద్ గాయ పడ్డాడు. నాగేంద్రనాయక్‌ను హుటాహుటిన సత్యసాయి ఆసుపత్రికి తరలించారు. తరగతి గదిలో పేలుడు ఎలా సంభవించిందనేది ఎవరికీ అంతు చిక్కలేదు. ఎక్కడైనా తూటా లభించి ఉంటే దాన్ని తెచ్చి గదిలో బ్యాటరీతో అనుసంధానం చేయడం వలన ప్రమాదం జరిగిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థి కూర్చున్న చోట చిన్న బ్యాటరీ, ఇనుప ముక్కలు లభించాయి.. విద్యార్థి బ్యాటరీని, తనకు దొరికిన మరో వస్తువుతో కలిపే క్రమంలో పేలుడు జరిగి ఉండవచ్చని చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఎంఈవో సంఘటనా స్థలాన్ని సందర్శించారు. పిల్లవాడు బాగా భయపడడంతో ఏమీ చెప్పలేక పోతున్నాడు. బ్యాటరీ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉండ వచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చారు.



శరీరంపై నిప్పురవ్వలు కారణంగా ఇలా గాయాలు



బ్యాటరీ, ఇనుప ముక్కలు

బంధువుల అంత్యక్రియలకు వచ్చి ఇద్దరి మృత్యువాత

● అక్కడికక్కడే ఒకరు, ఆస్పత్రిలో మరొకరి మృతి ● ద్విచక్రవాహనాన్ని ట్రాక్టరు ఢీకొనడంతో ప్రమాదం

ప్యాపిలి, అవుకు, న్యూస్‌టుడే : అంత్యక్రియలకు హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తూ జరిగిన ప్రమాదం ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన నేరేడుజర్ల బూరుగుల గ్రామాల సమీపంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు గ్రామస్థులు అందించిన వివరాల మేరకు నేరేడుజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద కొండయ్య శనివారం మృతి చెందారు. ఈ సమాచారం అందుకొన్న అల్లుడు అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కుమ్మరి కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతని బావ అయిన నడిపి సుబ్బన్నతో కలిసి ద్విచక్రవాహనంలో నేరేడుజర్ల గ్రామానికి వచ్చారు. పనులు ముగించుకొని వెళ్తుండగా వీరి వాహనాన్ని అవుకు మండలం లక్షుంపల్లె గ్రామ సమీపంలో ట్రాక్టరు ఢీకొంది. ఈ ఘటనలో నడిపి సుబ్బన్న (45) అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన కుమ్మరి కృష్ణను పోలీసులు డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను కోలుకోలేక మృత్యువాత పడ్డారు. ఇతనికి ఇంకా వివాహం కాలేదు. అవుకు, ప్యాపిలి మండలాల పరిధిలో ప్రమాదం జరగడంతో ఇంకా ఎవరూ కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడటంతో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకొంది.



ఆసుపత్రిలో మృతి చెందిన కుమ్మరి కృష్ణ

చిన్నారి తల్లికి ఎంత కష్టమో!

- పసికందుతో మూడు గంటల నిరీక్షణ
- సేవా సదనంలో దయనీయం

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ప్రియుడి చేతిలో మోసపోయిన 16 ఏళ్ల వయసున్న అభాగ్యురాలి దీనగాథ ఇది. అటు తండ్రి.. బంధువులు కాదన్నారు.. ఇటు ప్రియుడు కనిపించకుండా పోయాడు. అయినా ధైర్యాన్ని గుండె నిండా నింపుకొని ఆ బాలిక(తల్లి) ఓ బిడ్డకు జన్మనిచ్చింది. తుదకు 1098 సంస్థ చేరదీసి.. ఐసీడీఎస్ సేవా సదన్‌లో చేర్చడానికి తీసుకెళ్లగా.. అక్కడి అధికారులు మానవత్వాన్ని, బాధ్యతను మరిచారు. ఆ బాలికను 'మేము చేర్చుకోం.. వయసు సరిపోదు. అయినా పోషణకు డబ్బులు కూడా లేవంటూ' తెగేసి చెప్పడం విచారకరం. దీంతో ఆ చిన్నారి తల్లికి ఏం చేయాలో, ఎక్కడికి వెళ్లాలో తెలియక ఆవేదనకు గురైంది. మూడు గంటల నిరీక్షణ తర్వాత విధిలేక రెండు రోజులపాటు ఆశ్రయం ఇస్తామంటూ అంగీకరించారు. ఈ ఘటన అనంత నగరం శారదానగర్‌లోని ఐసీడీఎస్ సేవా సదన్‌లో చోటు చేసుకుంది. విషయం ఏమంటే.. బత్తలపల్లి మండలానికి చెందిన ఆ బాలిక వయసు 16 ఏళ్లు. తల్లి మృతి చెందింది. తండ్రి కూలీ పని చేస్తుంటారు. ముఖ పుస్తకం(ఫేస్‌బుక్) ద్వారా ఓ యువకుడితో పరిచయం ఏర్పడింది. ఇదికాస్త ప్రేమకు దారి తీసింది. ఆ యువకుడితో చనువుగా తిరిగింది. ఆ మోసగాడు శారీరకంగా లోబరుచుకున్నాడు. ఆ బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న మోసగాడు కనిపించకుండా జారుకున్నాడు. విషయం తండ్రికి తెలిసే లోగా.. ఆరు నెలల గర్భిణి. అబార్షన్ చేయించడానికి కూడా వీలులేని పరిస్థితి. తండ్రి ఇంటి నుంచి పంపించేశాడు. దీంతో నగంరలోని ఓ హోమ్‌లో ఇప్పటిదాకా తలదాచుకుంది. ఈనెల 14న సర్వజన వైద్యశాలలో ప్రసవం పొందింది.

రెండురోజులే ఆశ్రయం..

నాలుగు రోజులపాటు పసికందుతో ఆ చిన్నారి తల్లి నరకం చూసింది. ఇక ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తారన్న విషయాన్ని తెలుసుకుంది. బంధువులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడలేదు. తప్పుడు పని చేశావు.. ఇంటికి రావద్దంటూ తండ్రి తెగేసి చెప్పాడు. ఈ విషయం తెలుసుకున్న ఓ వ్యక్తి 1098కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సంస్థ ప్రతినిధులు శనివారం ఆస్పత్రికి వెళ్లి తల్లీబిడ్డను తీసుకుని బాలల సంక్షేమ సమితి(సీడబ్ల్యూసీ) వద్దకు తీసుకెళ్లారు. శారదానగర్‌లో ఉన్న ఐసీడీఎస్ సేవా సదన్‌కు తీసుకెళ్లాలంటూ ఆ సమితి ఉత్తర్వు జారీ చేసింది. సదరు 1098 సంస్థ ప్రతినిధులు ప్రత్యేక వాహనంలో శనివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో సేవా సదన్‌కు తీసుకెళ్లారు. 'తాము చేర్చుకోం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వయసు సరిపోదు. అయినా బడ్జెట్ లేదు'.. అంటూ సేవా సదన్ అధికారి వనజాక్షి చెప్పారు. జిల్లాలో లైసెన్సు పొందిన 39 హోమ్‌లు ఉన్నాయి. అక్కడికి తీసుకెళ్లండంటూ ఆమె చెప్పారు. సీడబ్ల్యూసీ ఉత్తర్వు ఇచ్చింది. చేర్చుకోవాలని 1098 ప్రతినిధులు ప్రాధేయపడ్డారు. అయినా అంగీకరించలేదు. సీడబ్ల్యూసీ సభ్యులతో మాట్లాడారు. ఈనెల 21వ తేదీ వరకు మాత్రమే ఇక్కడ ఉంటుంది. ఆ తర్వాత తీసుకెళ్లాల్సిందేనంటూ ఆమె తెగేసి చెప్పారు. ఇదే సమయంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జేసీ-2 విషయం తెలుసుకున్నారు. ఆశ్రయం కల్పించాలని సూచించారు. ఇలా మూడు గంటల నిరీక్షణ తర్వాత ఆ తల్లీబిడ్డను సదన్‌లో చేర్చుకున్నారు. బాలికను మోసగించిన యువకుడిపై బత్తలపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిసింది.



ఐసీడీఎస్ సేవా సదనం

రెండోరోజు గ్రూపు--1 పరీక్ష ప్రశాంతం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలో రెండోరోజు నిర్వహించిన గ్రూపు-1 ప్రధాన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రెండు కేంద్రాల్లో మొత్తం 688 మంది అభ్యర్థులకుగాను, 441 మంది(64.9శాతం) హాజరైనట్లు పరీక్షల కోఆర్డినేటర్, డీఆర్వో మల్లీశ్వరీదేవి తెలిపారు. ఈనెల 21న పేపర్-2 పరీక్ష ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

నేడు సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలు (ఎన్ఐఓఎస్) ఆదివారం నిర్వహిస్తామని వయోజన విద్య జిల్లా సంయుక్త సంచాలకులు ఉమాదేవి తెలిపారు. జిల్లాలోని 479 పంచాయతీల్లో 52 మండలాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎప్పుడైనా హాజరై 3 గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుంది. సాక్షరభారత్ 14వ దశ ఉత్తీర్ణులు కాని వారు, పరీక్షలకు గైర్హాజరైన పరీక్ష రాయాల్సి ఉంటుంది. జిల్లాలో 22,082 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.

వర్సిటీలో కీలక అధికారుల నియామకం

ఎస్.కె.విశ్వవిద్యాలయం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ముగ్గురు ఆచార్యులకు కీలక పదవులు అప్పగిస్తూ ఉపకులపతి రాజగోపాల్ నిర్ణయించారు. రసాయనశాస్త్రం విభాగం సీనియర్ ఆచార్యులు ఎం.సి.ఎస్.శుభను యూజీసీ డీన్‌గా నియమించారు. ఇప్పటికే పీజీ డీన్, సీడీసీ డీన్‌తో పాటు పలు అకడమిక్ పదవులు చేపట్టడంతో ఆమెకు పెద్దపీట వేశారు. వర్సిటీ పరిధిలో జాతీయ సేవాపథకం కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి జాగ్రఫీ విభాగం ఆచార్యులు కృష్ణకుమారిని నియమించారు. ఇప్పటికే విభాగం అధిపతిగా, సాంస్కృతిక విభాగం సమన్వయ కర్తగా పని చేసిన అనుభవం ఉంది. ఎస్కేయూ ప్రవేశాల సంచాలకులుగా వృక్షశాస్త్రం విభాగం ఆచార్యులు తిమ్మానాయక్‌ను నియమించారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్తగా, విభాగం అధిపతిగా పని చేయడంతో అవకాశం కల్పించారు.

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో ఆదివారం ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 45 అభిషేకాలు, నాలుగు స్వర్ణకవచ సేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో శనివారం 1777మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 45గదులను రిజర్వుచేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ. 59800విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

రైతులను ఆదుకుంటాం

ప్రత్యామ్నాయ పంటల విత్తనాల పంపిణీ

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: కరవు రైతును ఆదుకోవాలన్న ఉన్నతాశయంతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా అందిస్తున్నట్లు శిశుసంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.5 వేల విలువైన విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణలో విత్తన పంపిణీ మంత్రి ప్రారంభించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించారు. నిల్వలపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. విత్తన సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగు అంతంత మాత్రమే అన్నారు. వేరుసెనగకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకుంటే ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ఉలవలు, పెసలు, అలసంద, సజ్జ, ఒన్న వంటి విత్తనాలను ఉచితంగా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. జేడీఏ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ-పంట నమోదులో చేశామని, ఆ రైతులకు మినహాయించి, ఇతరులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేణుగోపాల్, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్, వ్యవసాయాధికారి వాసుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



విత్తనాలను పంపిణీ చేస్తున్న మంత్రి సునీత



ఆవరణలో శుభ్రం చేస్తున్న అధికారులు

స్వచ్ఛ భారత్‌తోనే ప్రజారోగ్యం

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్‌తోనే ప్రజారోగ్యం సాధ్యమని డిప్యూటీ సీటీవో(సికింద్రాబాద్) నాగరాజు తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రైల్వే స్టేషన్ ఆవరణలో శనివారం అధికారులు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పర్సనల్ అధికారి(డీపీవో) లక్ష్మణరావు, స్టేషన్ మేనేజర్ తిప్పానాయక్, సీహెచ్ఐ దామోదర్‌మూర్తి పాల్గొన్నారు. తొలుత స్టేషన్ ఆవరణలో ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆవరణ, రైల్వే కాలనీ, ప్లాట్‌ఫాంపై పరిసరాలను శుభ్రం చేశారు. జోనల్ అధికారి నాగరాజు రైల్వేస్టేషన్ పరిశుభ్రతపై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఎస్సై పతే ఆలిబేగ్, ఉద్యోగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం

ఖాళీ బోరుబావుల మూసివేత

చిలమత్తూరు, న్యూస్‌టుడే: నిరుపయోగంగా ఉన్న బోరుబావులను వెంటనే మూసివేయాలని తహసీల్దార్ ఇబ్రహీం తెలిపారు. శనివారం స్థానిక చిలమత్తూరు చెరువులో ఖాళీగా ఉన్న బోరుబావిని మూసివేయించారు. తహసీల్దార్, ఎంపీడీవో శివానంద్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పలుచోట్ల రైతులు నీరు పడని బోరుబావులను అలాగే వదిలేశారన్నారు. అవి ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. అలాంటివాటిని వెంటనే మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేష్, రామాంజి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

లేపాక్షి, న్యూస్‌టుడే: కొండూరు సమీపంలో హంద్రీనీవా పనులు జరుగుతున్న ప్రదేశంలో విద్యుత్తు తీగలు మార్చాల్సి ఉన్నందున నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ జ్యోత్స్న తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో సరఫరాను నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.



మేళాపురంలో వెండికవచాలు అందిస్తున్న ఆంజనేయులు, కుటుంబీకులు

ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు

లాలేపల్లిక్రాస్(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన చేసి ప్రత్యేకంగా అలంకరించారు. దేమకేతేపల్లి, తిమ్మామిడిపల్లి, లాలేపల్లిక్రాస్‌లోని ఆంజనేయస్వామి ఆలయాల్లోనూ పూజలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

లేపాక్షి: పాతలేపాక్షి, చిన్నచెరువు కట్టపై వెలసిన ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు చేశారు. బసవన్నవీధికి చెందిన మహిళలు దీపారాధన చేశారు. స్వామిని కీర్తిస్తూ భజనలు చేశారు. అన్నదానం నిర్వహించారు.

మేళాపురం(హిందూపురం): పట్టణంలోని మేళాపురం ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్దిరెడ్డిపల్లికి చెందిన వ్యాపారవేత్త డి.సి.ఆంజనేయులు, కుటుంబీకులు స్వామికి రూ.2లక్షల విలువజేసే వెండి కవచాలు అందజేశారు. ప్రత్యేక కార్యక్రమాల సమయంలో అలంకరిస్తామని అర్చకులు తెలిపారు.

భజనమందిరం కూల్చివేతపై నిరసన

● పాక్షికంగా దుకాణాల మూసివేత ● నిందితులపై కఠిన చర్యలకు డిమాండ్

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక బాలాజీనగర్‌లోని భజనమందిరం కూల్చివేతపై శనివారం పట్టణంలో నిరసనలు పెల్లుబికాయి. వందలాది మంది ఆర్యవైశ్యులు దుకాణాలు మూసివేసి ప్రదర్శన చేపట్టారు. భజనమందిరం కూల్చినవారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతమవకుండా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి పట్టణ ఒకటో పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. భజనమందిరాన్ని ప్రొక్లెయినర్‌తో పడగొట్టి, కన్యకాపరమేశ్వరి విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన సంఘటనను తీవ్రంగా పరిగణించాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మునిపల్ వైస్ ఛైర్మన్ జేపీకే రాము, కౌన్సిలర్ నంజప్ప, దాసా గంగాధర్, సందేశ్, బైసాని రామప్రసాద్, శివకుమార్, వరప్రసాద్, ఆదర్శకుమార్, రాజేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, హిందూ సురక్షా సేవాసమితి ప్రతినిధులు కోరారు. ఈ విషయమై డీఎస్పీ కరీముల్లా షరీఫ్, సీఐలు ఇదుర్‌బాషా, మధుభూషణ్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. నిందితులపై కఠినచర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు ప్రదర్శనగా బాలాజీనగర్‌లోని భజనమందిరం వద్దకు చేరుకొని ఆ ప్రాంతాన్ని చదును చేశారు. విగ్రహం ధ్వంసం చేసిన ప్రాంతంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. పట్టణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ డీఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఆర్యవైశ్య నాయకులు



ధ్వంసమైన విగ్రహం స్థానంలో వినాయకప్రతిమ ప్రతిష్ఠాపన



సన్మానిస్తున్న ఎంఈవో తదితరులు

ఉపాధ్యాయులకు సన్మానం

కోడిపల్లి(లేపాక్షి): కోడిపల్లి పంచాయతీ వీబూదిపల్లి పాఠశాలలో సుదీర్ఘకాలం పరిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఫణిభూషణ్, అశోక్‌లను శనివారం ఎస్ఎంసీ సభ్యులు సన్మానించారు. ఎంఈవో నాగరాజునాయక్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దారన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు మోహన్‌బాబు, శంకర్ నాయక్, నాగసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనం అదుపుతప్పి గాయాలు


కంచిసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: కంచిసముద్రం-వీజడ్పీ పాఠశాల రహదారిలో శనివారం ద్విచక్రవాహనం అదుపుతప్పి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. చిలమత్తూరు మండలం ఓబుళాపురానికి చెందిన శ్రీనివాసులు(32), మరో ఇద్దరితో కలసి లేపాక్షి మండలం మానేపల్లి నుంచి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళ్తుండగా వాహనం అదుపుతప్పింది. శ్రీనివాసులుకు తీవ్ర గాయాలవగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పచ్చదనానికి సహకరించండి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: మానవులకు ప్రాణవాయువు అందించే మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌డీజీఎస్ కళాశాల కార్యదర్శి అనిల్‌కుమార్ కోరారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు, ఎన్‌సీసీ సమన్వయకర్తలు హేమంత్‌కుమార్, చరణ్, శ్రీనివాసనాయక్, అమరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లులేనిదే మానవ మనుగడ లేదన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి బైపాస్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం ఓ కారు అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో చిలమత్తూరు సర్వేయర్ శ్రీనివాసులు గాయపడ్డారు. చిలమత్తూరు తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ భాస్కర్‌రెడ్డికి చెందిన కారులో సర్వేయర్ శ్రీనివాసులు పని నిమిత్తం అనంతపురం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సర్వేయర్ కారును నడుపుతుండగా సోమందేపల్లి వద్ద జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి రహదారి విభాగినిని ఢీకొని, బోల్తా పడింది. ప్రమాదంలో కారు దెబ్బతినగా, శ్రీనివాసులు గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన కొందరు ఆయన్ను కారు నుంచి బయటకు తీశారు. పోలీసులు వెంటనే ఆయన్ను రహదారి అంబులెన్స్‌లో పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సర్వేయర్ చేయి ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు.



మాట్లాడుతున్న ప్రహ్లాదరావు

సాంకేతిక విద్యకు ప్రాధాన్యం

పెద్దగుడ్డంపల్లి(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రస్తుతకాలంలో సాంకేతిక విద్య అధిక ప్రాధాన్యత సంతరించుకుందని అనంతపురం జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రహ్లాదరావు పేర్కొన్నారు. హిందూపురం బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమపౌరులుగా దేశానికి అవసరమైన సేవలు అందించాలన్నారు. గత నెలలో జరిగిన బిగ్ డేటా అవగాహన సదస్సులో ప్రతిభచూపిన విద్యార్థులకు మద్రాసు ఐఐటీ ఆచార్యులు డాక్టర్ ముకుందరావు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సోమశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

31న వినాయక నిమజ్జనం

శాంతి కమిటీ సమావేశం

హిందూపురం, న్యూస్‌టుడే: ప్రశాంత వాతావరణంలో కలిసికట్టుగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకొనేందుకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ విశ్వనాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహ మంటపాలు ఏర్పాటు చేసుకొనేవారు ముందుగా ఆ ప్రాంత పోలీస్‌స్టేషన్‌లో తెలియజేసి అనుమతిపత్రం పొందాలన్నారు. 15 అడుగులకంటే తక్కువ ఎత్తు ఉండేలా చూసుకోవాలన్నారు. తాత్కాలిక విద్యుత్తు అనుమతులు పొంది మీటర్లు బిగించుకోవాలన్నారు. 31న నిమజ్జనం చేయాలని తీర్మానించారు. వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే గుడ్డం కొలనులో నీళ్లు నింపడం, ప్రొక్లెయినర్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. నిమజ్జనం ముందురోజు నుంచే మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వినాయక విగ్రహం అగ్నిప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారి అశ్వర్థ సూచించారు. విగ్రహాలు తీసుకెళ్లే మార్గాన్ని కూడా ఖరారు చేశారు. గురునాథ్ కూడలి, కేవీఎల్ రోడ్డు, మార్కెట్ కూడలి, పరిగి బస్టాండ్, అంబేడ్కర్ కూడలి, స్టేట్‌బ్యాంక్ కూడలి మీదుగా రైల్వేరోడ్డు, బాలాజీ కూడలి చేరుకొని అక్కడి నుంచి ఎంజీఎం స్కూల్ రోడ్డు ద్వారా గుడ్డం కొలనుకు చేరుకుంటాయన్నారు. సమావేశంలో మునిపల్ వైస్ ఛైర్మన్ జేపీకే రాము, భాజపా జిల్లా నాయకులు వరప్రసాద్, శివకుమార్, సూగూరు ఆంజనేయస్వామి దేవాలయ అధ్యక్షుడు నంబూరి ప్రభాకర్, ఎస్ఐ దిలీప్‌కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో మైనుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వనాథ్

గొరవనహళ్లిలో దోమలపై దండయాత్ర

గొరవనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొరవనహళ్లిలో శనివారం పీహెచ్‌సీ సిబ్బంది పర్యటించి దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యుడు డా.ఆదిశేషు మాట్లాడుతూ కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలవ్యాప్తిని నియంత్రించేందుకు కాలువలను శుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వాసుదేవ్, కీష్టప్ప, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం

విద్యార్థుల ప్రగతికి కృషి

కె.బసవనపల్లి(హిందూపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: సమాజాన్ని మార్చేశక్తి ఉపాధ్యాయులకుందని కిరికెర పంచాయతీ సర్పంచి హెచ్.ఎన్.రాము పేర్కొన్నారు. కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేశారన్నారు. ప్రధానోపాధ్యాయిని ఎ.అనూరాధ, ఉపాధ్యాయులు సుధాకరరెడ్డి, శ్రీనాథ్, శ్రీలక్ష్మి, లక్ష్మీనరసప్ప, మాధవరెడ్డి, రమేష్, సురేష్‌కుమార్, రాఘవయ్య, ప్రసాద్, రమణమోహన్‌రెడ్డి, నరసింహమూర్తి, పదోన్నతి పొంది ప్రధానోపాధ్యాయుడిగా వెళ్లిన రవీంద్రరెడ్డి, గుమస్తా లక్ష్మణస్వామిలకు ప్రధానోపాధ్యాయిని నాగమణి, తోటి ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులు

కొనసాగుతున్న సమ్మె

వీడీరోడ్(హిందూపురం అర్బన్): అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. బీఎస్పీ నాయకులు శ్రీరాములు, తిమ్మప్ప, రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ప్రతినిధులు రవి తదితరులు మద్దతు తెలిపాలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

పరిశీలన

ప్రహరీ లేక...

పచ్చదనం కనుమరుగు

కూలినా పట్టించుకోని యంత్రాంగం

పరిగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల చుట్టూ ప్రహరీలేక పచ్చదనం కనుమరుగవుతోంది. అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు 61 ఉన్నాయి. పైడేటి, ధనాపురం, శ్రీరంగరాజుపల్లి, యర్రగుంట, శాసనకోట, ఊటుకూరు, పరిగి తదితర పాఠశాలలకు ప్రహరీలు లేవు. గతంలో ధనాపురం, పరిగి, యర్రగుంట పాఠశాలలకు నిర్మించినా కూలిపోయాయి. సరైన పునాదులు లేకుండా సిమెంట్ బెడ్డింగ్ వేయటంతో గోడలు నెర్రెలిచ్చి పడిపోయాయి. ధనాపురం ఉన్నత పాఠశాలలో మొత్తం గోడ కూలిపోయింది. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వందలాది మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. చుట్టూ గోడలేకపోవటంతో గొర్రెలు, మేకలు, పశువుల ప్రవేశించి మొక్కలు తినేస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. పైడేటి, శ్రీరంగరాజుపల్లి ఉన్నత పాఠశాలలకు నూతన తరగతి గదులు నిర్మించారు. ప్రహరీ ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. పరిగి ఉన్నత పాఠశాలలో గతంలో నిర్మించిన ప్రహరీ పడిపోయింది. ఆకతాయిలు పాఠశాలలోకి చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకొంటున్నారు. యర్రగుంట ప్రాథమిక పాఠశాల, ఊటుకూరు ఉన్నత పాఠశాలలకు నిర్మించిన ప్రహరీలు దెబ్బతిన్నాయి. మరోవైపు చాలా పాఠశాలలకు అనువైన ఆటస్థలాలు కూడా లేవు. ఎంపీడీవో బాలమునయ్య మాట్లాడుతూ ఎస్ఎస్ఏ అధికారులను సంప్రదించి ప్రహరీల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.



ప్రహరీ లేని శ్రీరంగరాజుపల్లి ఉన్నత పాఠశాల

తహసీల్దార్‌కు సన్మానం


హిందూపురం అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసీల్దార్ పురస్కారం పొందిన తహసీల్దార్ చల్లా విశ్వనాథ్‌ను శనివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జేపీకే రాము, గుడ్డం రంగనాథస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మోహన్, నరేంద్ర తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలు అందించిన మరిన్ని పురస్కారాలు పొందాలని అభిలషించారు.

సంస్కృతాన్ని అభ్యసించాలి

విద్యానగర్(హిందూపురం(గ్రామీణం),న్యూస్‌టుడే: తెలుగు, హిందీ, ఆంగ్లంతోపాటు విద్యార్థులు సంస్కృతాన్ని అభ్యసించాలని ప్రముఖ సంస్కృత పండితుడు బి.ఎన్.మూర్తి పేర్కొన్నారు. స్థానిక శ్రీబాలాజీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎ.వీరభద్రప్ప అధ్యక్షతన శనివారం సంస్కృత భాషా దినోత్సవం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో పాదయాత్ర

కొట్నూరు(హిందూపురం అర్బన్),న్యూస్‌టుడే: లోకకల్యాణార్థం చేపట్టిన శ్రీక్షేత్రం కైవారంతాత రామదండు పాదయాత్ర శనివారం హిందూపురం పురపాలక, గ్రామీణ మండలంలో కొనసాగింది. ఉదయం కొట్నూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. సాయంత్రం చలివెందులకు చేరుకొన్నారు. బెంగళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య ఆసుపత్రి ఛైర్మన్ ఎంఎస్ జయరాం, బాలకృష్ణ, జగదీష్, శ్రీక్షేత్రం కైవారం తాత ఉత్సవ కమిటీ ప్రతినిధులు రవిశంకర్, రామచంద్రప్ప, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, భక్తిగీతాలు ఆలపిస్తూ పాదయాత్రలో భక్తులు ముందుకు సాగారు.



పాదయాత్రగా సాగుతున్న భక్తులు

కస్తూర్బాకు విరాళం



విరాళం అందిస్తున్న మోహన్‌కృష్ణ

లేపాక్షి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నాట్స్(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు మోహన్‌కృష్ణ తెలిపారు. లేపాక్షి కస్తూర్బా విద్యాలయంలో రక్షిత తాగునీరు, ఇతర సదుపాయాల కల్పనకు రూ.2లక్షల విరాళాన్ని శనివారం ఆయన ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారిణి ఛాయాదేవికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మోహన్‌కృష్ణ మాట్లాడుతూ నాట్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 106 పాఠశాలలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణకు తాను అభిమానినని ఆయన సూచన మేరకు మొదటిసారిగా విద్యాలయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఇక్కడ విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రూ.2లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యాలయంలో గ్రంథాలయానికి 1000 పుస్తకాలు అందిస్తానన్నారు. అనంతరం ఆయన్ను విద్యాలయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ వీరయ్య, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీపీ హనోక్, జడ్పీటీసీ ఆదినారాయణరెడ్డి, సర్పంచి జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్, తెదేపా నాయకులు డీఈ రమేష్, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

రైల్వేస్టేషన్ (హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని శనివారం హిందూపురం ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. మేళాపురంలోని వినాయక దేవాలయంలో పూజలు, తెలుగుతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం ఛాయాచిత్రకారులను ఆదుకోవాలని, ఇంటి స్థలాలు, పక్కా ఇళ్లు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, కార్యదర్శి నాని, సహాయ కార్యదర్శి గోపీకృష్ణ, కోశాధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల ఫొటోగ్రాఫర్లు తొలుత బస్టాండ్ ఆవరణ నుంచి ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించారు. మార్గమధ్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



పురంలో ప్రదర్శన



చిలమత్తూరులో....

EENADU THE WAY CLASSIFIEDS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

శ్రీసాయిదుర్గా వెజిటబుల్ నర్సరీ: మా వద్ద టమోటా, మిరప, వంగ, చెండుమల్లి హైబ్రిడ్ నార్లు ఆర్డర్లపై లభించును. మసీదు ప్రక్కన, సి.కె.పల్లి రోడ్, యన్.యస్.గేటు, M.N.కుళ్లాయప్ప, Ph: 8142577021, 9959644710.

FOR SALE

రైతులకు శుభవార్త ఆపిల్ బేర్ మొక్కలు అమ్మబడును మరియు ఆపిల్ బేర్ ఫ్రూట్స్ కొనబడును. SBMS అనంతపురము. 9666265233, 9542264330.

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.



VEHICLES FOR SALE

Vehicles for Sale: Where as Condition Indusind Bank Ltd. D.No.11/170-A, 2nd Floor, Meda Ramaiah Setty Mansionn, Anantapur. Open Auction- Date: 21/08/2017, 11AM. Cell: 9959455108/ 7093982028. Buyer has come to along with ID & Address Proff. Registration No.: AP02TC7215, Model: Bajaj Re-compact-2016, AP21TA2488, Bajaj Re-Compact-2016, AP02TC 6818, Bajaj Re-Compact-2016, AP02TC1779, Bajaj Re-Maxima-2014, AP02TC1136, Bajaj Re-Compact-2014, AP02TC6171, Bajaj Re-Compact-2016 AP02TD1832, Bajaj Re-Compact-2016, AP02TC2303, Piaggio APE Pass-2015, Ch No.: MAILE2FYSG3K39228, M&M Alfa Passenger-2016, AP02TC 8801 - Bajaj Re-Optima-2016, Ch No.: MA1LE2FYSF3L69771, M&M Alfa Passenger-2016.



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తాయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

ప్రపంచప్రఖ్యాతిగాంచిన 100% ఆర్గానిక్ Alovera (కలబంద) ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు జిల్లా అంతటా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. (No Investment) ✆ 84285 75969.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

PACKERS & MOVERS

శ్రీదుర్గా ప్యాకర్స్ & మూవర్స్. మీరు ఇల్లు మారుతున్నారా? వెంటనే సంప్రదించండి. All Over India. Office 3rd రోడ్, సాయిబాబా గుడి దగ్గర. Ph: 9849126992, 08554-230992.

All India ప్యాకర్స్ & మూవర్స్, మారుతి నగర్, ATP. మీరు ఇల్లు మారుతున్నారా? లోకల్ +All Over India ఎక్కడికైనా మీ ఫర్నీచర్ Shift చేయబడును. ✆ 9100314721.



ఫరెవర్, బ్యూటీ, క్లాసిక్ వైట్ ఫెయిర్నెస్ క్రీమ్స్ వాటర్ బేస్డ్ హెయిర్ ఆయిల్స్, స్త్రీలకు ఛాతి ఫిట్‌నెస్ ఆయిల్స్, క్రీమ్స్ హోల్‌సేల్ బ్యూటీపార్లర్ ఐటమ్స్ కొరకు 9866966117.



Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.



SPOKEN ENGLISH

మీ ఇంట్లో ఉంటూ ప్రతిరోజు 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm). మీ ఇంట్లోనే హోమ్ ట్యూషన్ లేదా ఇన్స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు ✆ 9440741997. (sin: 2006)

COACHING CENTRES

CA-CPT/IPCC కోచింగ్. CA Faculty (35 years Experienced) ఆధ్వర్యంలో CA-CPT/IPCC, ICMA Foundation & Inter Fail అయిన విద్యార్థులకు Study Hours, Daily Tests & Grand Test & కోచింగ్‌కు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర॥ సాయిస్నేహ అకాడమి, రాజురోడ్డు, అనంతపురం. సెల్: 9849854875.



TAX CONSULTANCY

July GST Returns file చేయటానికి ఈ రోజు ఆఖరితేది. పై సేవలకు సంప్రదించండి. మున్సిపల్ కాంప్లెక్స్, షాపు నెం. 28, టవర్‌క్లాక్ దగ్గర, అనంతపురం. Cell: 8143109040.



AYURVEDIC

స్పైనల్‌కేర్ స్పెషలిస్ట్ Dr. B.M. జేకబ్ BAMS (కేరళ) గారు ప్రతినెల రెండవ ఆదివారం అమూల్య కేరళ ఆయుర్వేదం, అనంతపురం విచ్చేస్తున్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 221110, 9440785957.

DIABETIES

షుగర్, బి.పి., గుండెకు ప్రత్యేకముగా చూడబడును. Master Health Check @ 3500 రూ. 2D Echo, TMT, X-Ray, ECG అన్ని పరీక్షలు డాక్టర్ కన్సల్టెన్సీ. అమృత హాస్పిటల్, సాయినగర్ 1st Cross, ATP. 9885161342.

RHEUMATALOGY

డా॥ పి.దామోదరం, MDDM (NIMS), రుమటాలజిస్ట్, కీళ్ళవాతం నిపుణులు. శుభోదయ రుమటాలజి హాస్పిటల్, Opp. SBH, రామానుజం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 77023 22499.

Your Powerful 5 Lines Classified Ad will cost you Rs.230/- Extra 5% GST



ASTROLOGY

శ్రీదుర్గావైష్ణవి జ్యోతిష్యకేంద్రం పండిత్ శ్రీ దేవేందర్‌రావ్ గారు. కేరళ, బెంగాళీ, అఘోరి, నాగసాధువిద్య నుంచి మీకు ఎలాంటి కఠిన నిగూఢ సమస్యలకు కొద్దిరోజులలో పరిష్కారం చూపగలరు. 09008429340.



TAILORING

మావద్ద మహిళలకు ఉచితంగా టైలరింగ్ నేర్పబడును. అన్నిరకాల డిజైన్లు జూకీ మిషన్ మీద ట్రైనింగ్ ఇవ్వబడును. త్రిభువన్ టెక్నాలజీస్, సం॥ R.కులశేఖర్, 9885991292.



FLAT FOR SALE

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ఫ్లాట్స్ కలవు. ✆ 93930 64363

2 BHK Flat For Sale: (1100 Sq.Fts) రామచంద్రనగర్ (బస్టాండుకు దగ్గరగా)లోని లక్ష్మిప్రియ అపార్ట్‌మెంట్ Flat No.001, లిఫ్ట్, నీటివసతి కలదు. Cont: 9032006577.

HOUSE FOR SALE

అనంతపురంలోని విద్యుత్ నగర్‌లో క్రొత్తగా కట్టిన ఇల్లు (8 Cents) అమ్మకానికి కలదు. సంప్ర॥ 9866459053, 8919492865.

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

ATP కళ్యాణదుర్గం రోడ్డు జొన్నా ఐరన్‌మార్ట్ ఎదురుగా గల కాలనీల మధ్యలో 30', 25' వెడల్పు గల తారు రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో అన్ని సౌకర్యాలతో లే అవుట్‌లో 100% వాస్తుతో మోడ్రన్ Elevetionsతో కొత్తగా నిర్మించబడుతున్న 50 ఇండ్ల (Row Houses) గృహ సముదాయము. 9063552577, 9966146485.

కదిరి–హిందూపురం రోడ్డులో (కదిరి నరసింహస్వామి ఉత్తర రాజగోపురంకు దగ్గరలో) దక్షిణ, ఉత్తరం ఫేసింగ్ కల ఇల్లు అమ్మకమునకు కలదు. వివరాలకు: 9059161261.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

DTCP అప్రువ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర: 7676100009, www.royalprovince.com

అనంతపురం To బెంగళూరు వెళ్ళే N.H ప్రక్కన కమర్షియల్, రెసిడెన్షియల్ DTCP అప్రూవల్ కలిగిన ప్లాట్స్ తక్కువ ధరలో కలవు. cont: 7995060896.

అనంతపురం – బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కనకల Venture నందు Plots Salesకి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్ 9866190886.

అనంతపురం TV టవర్ దగ్గర సర్వేనెం. 94/3, 7.5 సెంట్ల స్థలం అమ్మబడును. Contact: 9032006577.

అనంతపురం నుండి కదిరి రోడ్డుకు ఇటుకులపల్లి అనంతలక్ష్మి కాలేజ్ ప్రక్కన డెవలప్‌మెంట్లతో కూడిన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు కలవు. ప్లాట్లు చూడటానికి కారు సౌకర్యం కలదు. సంప్ర॥ 7013353063, 9666955575.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

పుట్టపర్తి, రైల్వేస్టేషన్ ఎదురుగా, 20 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 93904 23236.



TV REPAIR

శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & సర్వీసింగ్ సెంటర్



35 సం॥ ఎలక్ట్రానిక్స్ సర్వీస్‌లో అనుభవం ఉన్న సర్వీస్ ఇంజనీర్స్ వారిచే LED, LCD TV ప్యానల్స్ సర్వీసింగ్ SONY, LG, SAMSUNG మొ॥ అన్ని కంపెనీల టి.వి.లు సర్వీసింగ్ చేయబడును.

1st క్రాస్, సూర్యానగర్, పల్లవి టవర్స్ వెనుక, అనంతపురము. Ph. No. 08554-245777 9493644144



రుద్రంపేట A.M.D. ఫంక్షన్‌హాల్ ప్రక్కన 14 సెంట్లు గోడౌన్ కలదు. నర్సరీకి, గోడౌన్‌కి, ఫ్యాక్టరీకి అనుకూలముగా కలదు. బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9908844099.



Wanted Senior Medical Rep Commssion Base 27%HQ Ananthapur max-iglowhealthcare@gmail.com 9490330009

ATP సన్‌రైజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు మేనేజర్, సర్వర్లు (M/F) 3 సం॥ అనుభవం కలిగిన వారు కావలెను. సం॥ 9440708192, 9908323230.

10th PASS/ FAIL వారానికి 3,000/-, ఉండడానికి రూము + భోజనం ఉచితం. వయస్సు 18 నుండి 40 సం॥లోపువారు కావలెను. No Extra Fees. ✆ 73973 25255.

అనంతపురం హౌసింగ్‌బోర్డులోని బ్రాహ్మణుల ఇంటిలో ఉదయం మాత్రమే వంట చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి కావలెను. సెల్: 9908405188.

అనంతపురం పట్టణములో 3 స్టార్ హోటల్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, (కంప్యూటర్ ఆపరేటర్స్) సూపర్‌వైజర్స్, Ex-సర్వీస్‌మెన్, రూం బాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, వంట మనుషులు, పనిమనుషులు, సప్లయర్స్, లేబర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. Ph: 9550437944.

కడపటౌన్‌లోని హిమాలయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

రక్షిత హోంకేర్ (హైద్రాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్లు నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

మీ ఏరియా/ గ్రామము/ మండలములోనే ఉండి Star Info Systmes నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పురుషులు కావలెను. 7-2-346/1, జనగామ. సెల్: 96402 79550.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

వంటమనిషి కావలెను. నెల్లూరు ప్రకాశ్‌నగర్‌లో పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్సుగల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంటమనిషి కావలెను. జీతం: రూ. 8వేలు నుండి 10వేల వరకు ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర॥ ✆ 99495 56556

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ॥ 17 వేలు. OTతో ఆపైన. రూం+భో॥ ఫ్రీ. Q:5th ఆపైన. 7097123055, 7097422984.

తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థయందు జాబ్స్ కలవు. 1. అకౌంటెంట్ (B.Com/ M.Com. with Tally) 2. రిసెప్షనిస్ట్ (Degree). 3. మిషన్ ఆపరేటర్ (Diploma/ ITI with Electrical/ Electronics). 4. Office Boy (8th to Inter) ఆసక్తిగలవారు మీ పూర్తి బయోడేటాను ఫోను నెంబరు తప్పనిసరిగా వ్రాసి Post Box No.126, S.V.University Post Office, Tirupati Address నకు పంపగలరు.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/పలావులు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

Bangalore Car Driver Reqd. 12 Yrs. Experience. Free Stay. Salary 12,000 Plus. Overtime. Call: 09740098064.

Bangalore Guesthouse Cook 7 Yrs. Experience free stay food Salary 10,000. Call 09740098064.

Wanted Lady Experenced Teachers to teach 1st Class to 7th class all subjects. A.J.E.M. School, Aravind Nagar. Ph: 7075097711.

ATPలో జాబ్ చేయుటకు రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, డేటా ఎంట్రీ, కంప్యూటర్ ఆపరేటర్, డెలివరీబాయ్స్, ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్, ITIవారు కావలెను. Ph: 8341292236.

జెమిని డిజిటల్ ప్రెస్, ATP నందు పనిచేయుటకు టెక్నికల్ స్టాఫ్ (ఫోటోషాప్ తెలిసినవారికి ప్రాధాన్యత) & ఆఫీస్‌స్టాఫ్ కావలెను. స్వయంగా బయోడేటాతో హాజరు కావలెను. Cont: 9440285945.

కావలెను: అనంతపురం జిల్లాలో ప్రముఖ పెస్టిసైడ్స్ MNC మరియు ఇండియన్ కంపెనీలలో పనిచేయుటకు సేల్స్ రెప్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ కావలెను. మరియు ప్రముఖ ఎరువుల మరియు పురుగు మందుల షాపునందు పనిచేయుటకు బాయ్స్, రెప్రజెంటేటివ్స్, అకౌంటెంట్లు (Tally) Full Time work చేయుటకు లేడీస్ & జెంట్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత: ఏదేని డిగ్రీ. ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు 7 రోజుల లోపల బయోడేటా పంపవలెను. S.L.V ఆగ్రోటెక్ కార్పొరేషన్, D.No. 13-3-408, Opp: RTC బస్టాండ్, అనంతపురం. Cell: 9000588999. email: slvgroupsatp@gmail.com

EGS Groups నందు జాబ్ చేయుటకు B.Tech, ECE, CSE, IT, డిగ్రీ పూర్తిచేసిన M/F అభ్యర్థులు వెంటనే కావలెను. సంప్ర॥ 7386665489, 7893712134.

5 లైన్ల ప్రకటన రూ. 230/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు

అనంతపురం : 9989997628, 8008709788

హిందూపురం : 8008001642, 9000766043

ధర్మవరం : 8008001769

గుంతకల్లు : 8008709787

తాడిపత్రి : 9989997628

కదిరి : 9000766043

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

FACULTY / TEACHERS

బత్తలపల్లిలోని విజ్ఞానభారతి విద్యాలయం నందు పనిచేయుటకు 1to 5th Class బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కావలెను. సంప్ర॥ Cell: 8328302604.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీరేణుకా ట్రావెల్స్ - కావేరి పుష్కరాలకు గాను స్పెషల్‌యాత్రలు. 11-9-17 నుంచి 23-9-17వరకు హొగెనేకల్లు, భవానీకి డైలీ బస్సు సౌకర్యం కలదు. టిక్కెట్ వెల 1500/- మరియు మైసూరు, శ్రీరంగపట్నం, త్రివేణి సంగమంకు టిక్కెట్టువెల 1300/- నాలుగు రోజులు మైసూరు, ధర్మస్థలం, వర్ణాడు, శృంగేరి, తేదీలు: 11,15,20,23-9-17, టిక్కెట్టువెల 3000/-. 22-9-17, 6 రోజులు మైసూరు, ధర్మస్థలం, వర్ణాడు, మురుడేశ్వర్, గోకర్ణ, టిక్కెట్టువెల: 5500/-. 22-9-17, 6 రోజులు రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, భవానీ టిక్కెట్టువెల 5500/-. Ph: 9440556717, 9059061551, 9966740770.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ఎవరూ తగ్గరే.. ప్రగతికి ఒప్పరే!

(మొదటి పేజీ తరువాయి) కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎంపీ నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్యే బీకే పార్థసారధి మధ్య ప్రచ్ఛన్న యుద్ధమే జరుగుతోంది. ఎంపీది సొంత మండలం కావడం, ఎమ్మెల్యే పరిధిలో ఈ మండలం ఉండటంతో.. ఇక్కడ తనదే ఆధిపత్యం ఉండాలంటూ ఇద్దరూ వ్యక్తిగత ప్రతిష్టకు పోతున్నారు. దీంతో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలులో ఈ మండలం వెనక్కి పోతోంది. ఒకరి నిర్ణయాలకు మరొకరు మోకాలడ్డేలా నిర్ణయాలు తీసుకుంటూ అధికారులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు. ఇద్దరూ అధికార పార్టీలో ముఖ్యులు కావడంతో అక్కడి అధికారులతోపాటు, జిల్లాస్థాయి అధికారులు కూడా వీరికి సర్దిచెప్పలేక తలపట్టుకుంటున్నారు.

39 పనుల మాటేమిటి?..

ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య ఆధిపత్య పోరుకి.. గోరంట్ల మండలంలోని నీరు-చెట్టు పనులే ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఈ మండలానికి గత ఆర్థిక సంవత్సరంలో 63 పనులు మంజూరయ్యాయి. అప్పట్లో ఆధిపత్య పోరు ఉన్నప్పటికీ గత కలెక్టర్‌తో పాటు, అధికారులు నచ్చజెప్పి ఎలాగోలా 60 పనులు జరిగేలా చూశారు. మిగిలిన మూడు పనుల విషయంలో పొరపొచ్చాలు వచ్చాయి. అవి మాత్రం అలాగే ఉండిపోయాయి. ఈ ఏడాదిలో ముఖ్యమంత్రి చంద్రబాబు వేసవి నుంచి నీరు-చెట్టు పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఎన్ని పనులైనా మంజూరుకు అనుమతించారు. ఈ క్రమంలో గోరంట్ల మండలానికి మళ్లీ రూ.5.3 కోట్ల విలువైన 60 పనులు మంజూరయ్యాయి. వీటిలో 7 పనులు రూ.10 లక్షలు కంటే ఎక్కువ అంచనా వ్యయమైనవి కావడంతో ఇంజినీర్లు వీటికి టెండర్లు పిలుస్తున్నారు. మరో 14 పనులు నీటి సంఘాలు చేపట్టాయి. ఇక జన్మభూమి కమిటీల ద్వారా ఆమోదం పొంది చేయాల్సిన పనులు 39 వరకు ఉన్నాయి. వీటి విషయంలోనే ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతోంది.

చేయొద్దు.. చేయాలి..

పనులు చేయాలని ఒకరు, చేయకూడదని మరొకరు పట్టుబడుతున్నారు. జన్మభూమి కమిటీలు కొన్ని పనులను ఆమోదించాలని ఓ ప్రజాప్రతినిధి పట్టుబడితే, ఆ కమిటీల పెత్తనం ఏంటని మరొకరు ప్రశ్నిస్తున్నారు. ఈ పోరు కారణంగా దాదాపు మూడు, నాలుగు నెలకుపైగా ఇక్కడి నీరు-చెట్టు పనుల పంచాయితీ తీరడం లేదు. ఇటీవల ఓ ప్రజాప్రతినిధి ఒత్తిళ్లతో అధికారులు సాహసం చేసి 39 పనుల్లో జన్మభూమి కమిటీ ఆమోదించిన 16 పనుల వివరాలను చిన్ననీటి పారుదలశాఖ ఈఈ కార్యాలయానికి పంపారు. అక్కడ ఒప్పందం జరగాల్సి ఉండగా, ఇది తెలిసిన మరో ప్రజాప్రతినిధి రంగంలోకి దిగి పనుల ఒప్పందాలు జరగకుండా హుకుం జారీచేసినట్లు తెలుస్తోంది.

ఉన్నతాధికారులూ స్పందించరే..

వాస్తవానికి వర్షాలు కురిసేలోపు నీరు-చెట్టు పనులు పూర్తిచేస్తే, వర్షాలు కురిసినపుడు ఆయా చెరువులు, వాగులు, వంకల్లో ఎక్కువగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు మాత్రం ఆధిపత్యం విషయంలో వెనక్కి తగ్గడం లేదు. ఈ మండలంలో పనుల పంచాయితీ కలెక్టర్, చిన్ననీటి పారుదలశాఖ ఎస్‌ఈ వద్దకు కూడా వెళ్లినట్లు తెలిసింది. వారు కూడా ఏం చేయలేని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఆ మధ్య అంగన్‌వాడీ భవనాల నిర్మాణం విషయంలో కూడా పంచాయితీ నడిచింది. చివరకు కొన్నింటి నిర్మాణం చేపట్టారు. ఇంకా కొన్ని భవనాల నిర్మాణంపై వివాదం కొనసాగుతోంది. నీరు చెట్టు పనుల విషయంలో గోరంట్ల మండలంలో చాలా వరకు వెనుకబడిందనీ.. ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలే ఇందుకు కారణమని జల వనరుల శాఖ కీలక ఇంజినీర్ ఒకరు 'ఈనాడు'తో పేర్కొన్నారు.

22న హెచ్చెల్సీకి నీరు విడుదల

(మొదటి పేజీ తరువాయి) వెయ్యి క్యూసెక్కులకు పెంచనున్నారు. ఈ నీరు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే. ఇదే క్రమంలో కర్ణాటక కూడా తన వాటాలో 200 క్యూసెక్కుల నీటిని బళ్లారి తాగునీటి అవసరాలకు ఇవ్వనున్నారు. మనం తీసుకునే నీటిని నేరుగా మధ్య పెన్నార్ జలాశయంలో(ఎంపీఆర్) నిల్వ చేస్తారు. ఇక్కడి జలాశయం పూర్తిగా ఒట్టిపోయింది. జలాలు అడుగంటాయి. ఈ జలాశయం సామర్థ్యం 5.17 టీఎంసీలు. 22న నీరు విడుదల చేస్తే కాలువ ద్వారా నాలుగు రోజుల్లో ఎంపీఆర్‌కు వచ్చే అవకాశం ఉంది. 0.21 టీఎంసీల దాకా కణేకల్లు చెరువు నిండిన తర్వాతే దిగువకు రానున్నాయి. వెయ్యి క్యూసెక్కులకు పెరగగానే వేగంగా ఎంపీఆర్‌కు చేరుతాయి. ఇక్కడ 1.21 టీఎంసీల దాకా నిల్వ చేస్తారు. ఇంత దాకా రావాలంటే కనీసం 20 రోజులుపైగా పట్టనుంది. ఆ తర్వాతే ఎంపీఆర్ దక్షిణ కాలువకు విడుదల చేస్తారు. ఈ కాలువ ద్వారానే చిత్రావతి జలాశయానికి(సీబీఆర్) చేరతాయి. ప్రస్తుతం సీబీఆర్‌లో నీటి నిల్వ 0.162 టీఎంసీలు మాత్రమే ఉంది. వీటిని తాగునీటికి ఉపయోగిస్తున్నారు. ఈ జలాశయం సామర్థ్యం 10 టీఎంసీలు. ఎంపీఆర్, సీబీఆర్ తర్వాత... పీఏబీఆర్ జలాశయానికి మళ్లిస్తారు. ఈ జలాశయం సామర్థ్యం 11.100 టీఎంసీలు. ప్రస్తుతం ఇక్కడ 1.4 టీఎంసీల నీరు ఉంది. ఈ నీటిని కూడా కేవలం తాగునీటికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. చుక్క నీరు కూడా సాగు అవకాశాలకు ఇవ్వకూడదని టీబీ బోర్డు నిక్కచ్చిగా నిర్దేశించినట్లు తెలుస్తోంది.

సలహామండలి సమావేశం 26న

జిల్లా నీటిపారుదల సలహా మండలి(ఐఏబీ) వార్షిక సమావేశం ఈనెల 22 నుంచి 26కి వాయిదా పడింది. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు రెవెన్యూ భవన్‌లో జరగనుందని హెచ్చెల్సీ ఎస్‌ఈ శేషగిరిరావు తెలియజేశారు. నంద్యాల ఎన్నిక నేపథ్యంలో సలహా మండలి సమావేశాన్ని 26కి వాయిదా వేశారు. ఆ రోజు నాటికి టీబీలో నిల్వలను బట్టి కేటాయింపులు ఉంటాయి. ప్రస్తుతం 52 టీఎంసీలు దాకా నిల్వ ఉంది.. మన హెచ్చెల్సీ వాటా ప్రకారం అయితే 7.8 టీఎంసీలు వచ్చే అవకాశం ఉంది. ఈ నీరు మొత్తం కేవలం తాగునీటి అవసరాలకే కేటాయిస్తారు.

బస్సుల రద్దు సరికాదు

అనంతపురం ఆర్టీసీ: నష్టాల పేరుతో పలు ఆర్టీసీ సర్వీసులను రద్దు చేయడం సమంజసం కాదని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అనంతపురం రీజియన్ వ్యాప్తంగా అధికారులు ఏకపక్షంగా సర్వీసులను తగ్గించి, కార్మికులను ఇతర డిపోలకు బదిలీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం నగరంలోని ఆర్‌ఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్‌ఎం చిట్టిబాబుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎంయూ రీజినల్ కార్యదర్శి భాస్కర్‌నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, శ్రీనివాస నగర్, అనంతపురము-515001
ఫోన్: 08554-244085, ఫ్యాక్స్: 08554-244224
Email:ro.anantapur@syndicatebank.co.in

12.07.2017 న ప్రచురించిన 06.07.2017 తేదీ గల ఈ-వేలం నోటీసుకు సవరణ (SARFAESI ACT 2002)

ఇందుమూలముగా రుణగ్రహీతలకు/హామీదారులకు మరియు ఇతర ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు 06.07.2017న రుణగ్రహీత, శ్రీ కె. రమేష్, ప్రొ॥ మెసర్స్ వైష్ణవి ఎంటర్ ప్రైజస్, డోర్ నెం. 7-4, ప్రకాష్ రోడ్, అనంతపురము వారికి చెందిన బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించుటకు సంబంధించి 25-08-2017 ఇ-వేలంను నిర్ణయించి సదరు నోటీసును తేది.12.07.2017 ఈ దినపత్రికలో ప్రచురించడమైనది. సదరు వేలం తేదీని 25-08-2017 నుండి 07.09.2017 నకు వాయిదా వేయడమైనది ఇందుకు సంబంధించిన ఈ క్రింద పేర్కొన్న మార్పులు తప్ప ఇతర నియమ నిబంధనలు యథావిధిగా వర్తించును.

ఇ-వేలం జరిగే తేది మరియు సమయం	07.09.2017 న ఉ॥11.00 గం॥ ల నుండి మ॥12.00 గం॥ల మధ్యన
బిడ్లు సమర్పించుటకు గల చివరి తేది	04.09.2017
ఆసక్తిగల కొనుగోలు దారులు ఆస్తి తనిఖీ నిమిత్తం గల తేది మరియు సమయం	04.09.2017

తేది: 19.08.2017
ప్రదేశము: అనంతపురము

సం/- అధీకృత అధికారి
సిండికేట్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, అనంతపురము

అనంతపురము జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ యాడికి శాఖ

వ్యవసాయ బంగారు ఆభరణముల వేలము ప్రకటన

కింద కనబరచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలపై అప్పు తీసుకొని గడువు తీరిన తరువాత కూడా నోటీసు మూలముగా తెలియపరిచినప్పటికీ తమ అప్పుల మొత్తం నేటి వరకు చెల్లించలేదు. కనుక సదరు ఆభరణములను తేది: **05-09-2017,** మంగళవారం మ॥ **03.00** గంటలకు మా బ్రాంచి ఆవరణంలో బహిరంగ వేలము వేయబడునని ప్రకటించమైనది. ఆసక్తిగల పాటదారులు ధరావత్తు మొత్తం రూ॥ 10,000/-లు **04-09-2017**వ తేదీ సోమవారం సాయంత్రం 3.00గం॥లలోపు **'బ్రాంచ్ మేనేజర్,** ADCC Bank Ltd., Branch **యాడికి'** వారి పేరున డిమాండు డ్రాఫ్ట్ లేదా పే ఆర్డర్ రూపేణా యాడికి నందు చెల్లుబాటు జరుగునట్లు తీసుకొనవలెను. గడువులోపల ధరావత్తు చెల్లించిన వ్యక్తులు మాత్రమే వేలం నందు పాల్గొనవలెను.

వరుస సంఖ్య	అకౌంటు నెంబరు	అప్పుతీసుకున్న తేదీ	పేరు మరియు చిరునామా	గ్రాములు	బాకీ మొత్తము 31-7-2017 నాటికి రూ॥లలో
1	545	6-11-12	డి.వెంకటయ్య S/o డి.వెంకటరాముడు చీమలవాగుపల్లి గ్రా॥, పెద్దపప్పూరు మండలం.	38.600	1,34,960
2	1569	11-5-12	వి.చిన్నకంబగిరి S/o వి.సి.కంబన్న, వేములపాడు గ్రా॥, యాడికి మండలం.	20.00	65,819
3	1577	25-5-12	జి.రామక్రిష్ణ S/o జి.పుల్లన్న, డి.నెం. 13/103, కోటవీధి, యాడికి	28.70	88,157
4	1616	26-6-12	సి.కొత్తరాముడు S/o సి.పుల్లన్న కమలపాడు గ్రామం, యాడికి మండలం	19.20	61,125
5	1686	29-8-12	టి.కంబగిరిస్వామి S/o టి.సి.బాలన్న, చింతలచెరువు గ్రామం, పెద్దవడుగూరు మం॥	29.80	1,30,722
6	1693	4-9-12	ఎ.లక్ష్మినారాయణ S/o ఎ.సి.నారాయణ పచ్చారుమేకలపల్లి గ్రామం, యాడికి మం॥	19.30	74,547
7	1713	12-9-12	వి.కంబగిరిరాముడు S/o వి.పి.కంబగిరిస్వామి డి.నెం.1/52, పెద్దగారిడివీధి, యాడికి మం॥	85.20	3,13,150
8	1718	12-9-12	జె.శివశంకర్‌రెడ్డి S/o రామిరెడ్డి వేములపాడు గ్రామం, యాడికి మం॥	19.20	85,510
9	1721	18-9-12	యస్.హుస్సేన్‌బీ W/o హాజీపీరా డి.నెం.7/781, యస్.యస్.కాలనీ, యాడికి	59.70	1,96,823
10	1728	28-9-12	జి.నారప్ప S/o జి.చౌడప్ప, పి.యంగన్నపల్లి గ్రామం, యాడికి మండలం	17.40	62,761
11 12	1745 1923	11-10-12 22-3-13	కె.విరుపాక్షిరెడ్డి S/o కె.సాంబశివారెడ్డి కుందనకోట గ్రామం, యాడికి మండలం	29.90 31.00	98,720 87,813
13	1773	6-11-12	కె.ఈశ్వరమ్మ W/o వెంకటేశ్వరయ్య కోనవుప్పలపాడు గ్రామం, యాడికి మండలం.	14.10	78,497
14	1774	6-11-12	కె.రామక్రిష్ణ S/o సుబ్బరాయుడు వి.కొట్టాలపల్లి గ్రామం, యాడికి మండలం.	19.80	81,721
15	1802	30-11-12	వి.ఆనంద్ S/o పి.రంగప్ప, చింతలచెరువు గ్రామం, పెద్దవడుగూరు మండలం.	45.90	1,67,468
16	1803	30-11-12	జి.సి.జెక్కన్న S/o జి.కంబన్న, చింతలాయపల్లి గ్రామం యాడికి మండలం.	8.00	30,055
17	1812	7-12-12	ఆర్.శంకర్‌రెడ్డి S/o ఆర్.కోటేశ్వరరెడ్డి కమలపాడు గ్రామం, యాడికి మండలం.	37.40	1,11,331
18	1821	18-12-12	సి.చంద్రశేఖర్ S/o సి.లింగన్న డి.నెం.6/125, అంకాలమ్మవీధి, యాడికి	11.40	66,019
19	1863	22-1-13	జి.జయరామిరెడ్డి S/o జి.ఓబులరెడ్డి పిన్నేపల్లి గ్రామం, యాడికి మండలం.	64.60	2,09,974
20 21	1881 2362	19-2-13 16-7-14	యస్.బాలసుబ్బరాయుడు S/o చన్నప్ప, కుప్పాల గ్రామం, యాడికి మండలం.	49.70 18.50	1,69,257 97,916
22	2107	5-7-13	కె.రామక్రిష్ణారెడ్డి S/o కె.ఆదినారాయణరెడ్డి తురకపల్లి గ్రామం, పెద్దపప్పూరు మండలం	33.60	95,372
23	2265	30-10-13	బి.రామక్రిష్ణయాదవ్ S/o బి.సి.గంగన్న రెడ్డిపల్లి గ్రామం, పెద్దపప్పూరు మండలం.	19.90	50,748
24 25	2312 2523	10-12-13 15-11-14	యన్.నరసింహారెడ్డి S/o యన్.రామిరెడ్డి డి.నెం.7/61, యన్.యస్.కాలనీ, యాడికి	28.00 25.30	74,974 1,43,706
26	2340	20-6-14	కట్టెల లక్ష్మినారాయణ S/o కె.సి.నారాయణ వేములపాడు గ్రామం, యాడికి మండలం.	36.90	1,01,308
27 29	2380 2506	28-7-14 6-11-14	కోనా తిరుమలరెడ్డి S/o చిన్న శివారెడ్డి కుందనకోట గ్రామం, యాడికి మండలం.	43.00 108.60	1,16,362 2,26,400
30	2392	14-8-14	డి.బావమ్మ W/o నబిసయ్యద్ డి.నెం.7/204డి, కుంటవీధి, యాడికి	17.80	46,975
31	2429	6-9-14	జి.లోకేశ్వరరెడ్డి S/o జి.పి.ఓబులరెడ్డి డి.నెం.7/59, పోలీస్‌స్టేషన్‌దగ్గర, యాడికి	35.60	1,15,634
32	2430	8-9-14	కె.చంద్రశేఖర్‌రెడ్డి S/o కె.వెంకటరెడ్డి డి.నెం.10/11, మార్కెట్‌వీధి, యాడికి	48.90	1,08,290
33	2444	18-9-14	భవగాని చిన్నయ్య S/o బి.నారప్ప డి.నెం.4/93, యంగన్నపల్లి గ్రా॥ యాడికి మండలం.	50.90	1,33,385
34	2449	24-9-14	కె.రామాంజినేయులు S/o పుల్లయ్య, చింతలాయపల్లి గ్రామం, యాడికి మండలం.	64.80	1,72,350
35	2520	14-11-14	ఎ.కొండారెడ్డి S/o ఎ.వెంకటరామిరెడ్డి ఎ.తిమ్మాపురం గ్రామం, పెద్దవడుగూరు మండలం.	32.00	74,395
36	2541	3-12-14	చిందం వెంకటరామిరెడ్డి S/o నారాయణరెడ్డి వీరారెడ్డిపల్లి గ్రామం, యాడికి మండలం.	75.00	1,70,135

వ్యవసాయేతర బంగారు ఆభరణముల వేలము ప్రకటన

1	1234	26-8-2011	యు.క్రిష్ణయ్య S/o సుబ్బరాయుడు డి.నెం.6/536, రాఘవేంద్రకాలనీ, యాడికి	32.00	1,35,528
2	1402	10-4-12	బి.క్రిష్ణయ్య S/o రామయ్య కోనవుప్పలపాడు గ్రామం, యాడికి మండలం.	23.10	93,751
3	1523	11-9-12	బి.వెంకటలక్ష్మి W/o రామక్రిష్ణ డి.నెం.7/58, ఆంజనేయస్వామి కాలనీ, యాడికి	32.50	1,31,020
4	1534	13-9-12	వై.శ్రీరాములు S/o వై.గోపాల్ రాయలచెరువు గ్రామం, యాడికి మండలం.	18.80	79,754
5	1540	18-9-12	పి.రామాంజినేయులు S/o సుంకన్న పి.యంగన్నపల్లి గ్రామం, యాడికి మండలం.	10.70	44,510
6	1577	30-10-12	డి.మహబూబ్‌బాషా S/o డి.హుసేనప్ప, డి.నెం.15/466, హాస్పిటల్‌కాలనీ, యాడికి	28.80	1,45,703
7	1585	2-11-12	ఆర్.వసుంధర W/o పోలిరెడ్డి కమలపాడు గ్రామం, యాడికి మండలం.	26.80	1,08,227
8	1603	24-11-12	వి.వెంకటరమణ S/o వి.సుబ్బరాయుడు డి.నెం.13/99, కోటవీధి, యాడికి	3.60	12,630
9	1614	5-12-12	యన్.నాగార్జున S/o యన్.జయన్న డి.నెం.6/463, రాఘవేంద్రకాలనీ, యాడికి	43.00	1,63,859
10	1618	11-12-12	పి.జయక్రిష్ణ S/o పి.లక్ష్మినారాయణ డి.నెం.6/496-1, వేములపాడు గ్రా॥, యాడికి మం.	22.80	83,688
11	1622	18-12-12	యు.ఆదినారాయణ S/o సుబ్బన్న కోనవుప్పలపాడు గ్రా॥ యాడికి మండలం.	20.40	81,253
12	1623	19-12-12	యస్.మహమ్మద్‌బాషా S/o యస్.మహమ్మద్‌ఖాసీం డి.నెం.7/28ఎ, కుంటవీధి, యాడికి	26.70	83,394
13	1628	26-12-12	జి.శివ S/o జి.వెంకటరాముడు డి.నెం.6/115, కొండకిందవీధి, యాడికి	11.30	84,803
14	1635	4-1-13	సి.రాఘవ S/o సి.రామాంజినేయులు డి.నెం.7/533ఎ, యన్.యస్.కాలనీ, యాడికి	40.00	1,60,078
15	1646	22-1-13	యస్.వెంకటస్వామి S/o యస్.హనుమంతు డి.నెం.7/517, యన్.యస్.కాలనీ, యాడికి	12.40	44,890
16	1649	22-1-13	డి.రమీజ D/o బావమ్మ డి.నెం.7/244, కుంటకట్టవీధి, యాడికి	18.40	75,948
17 18	1664 1966	8-2-13 10-9-14	E.నాగార్జున S/o గోవిందు చీమలవాగుపల్లి గ్రామం, పెద్దపప్పూరు మండలం.	20.00 19.00	77,388 51,359
19	1697	5-4-13	కె.బాషుసాబ్ S/o పాపాసాహెబ్ డి.నెం.7/132, కుంటవీధి, యాడికి	29.00	1,06,744
20	1715	7-5-13	వై.లింగమయ్య S/o వై.రాముడు కోనవుప్పలపాడు గ్రామం, యాడికి మండలం.	19.50	52,845
21	1764	27-6-13	సి.హెచ్.మునెప్ప S/o చిన్నరంగడు కమలపాడు గ్రామం, యాడికి మండలం.	16.20	42,733
22	1806	6-9-13	యన్.నారాయణ S/o యన్.పెద్దన్న డి.నెం.7/486, యన్.యస్.కాలనీ, యాడికి	25.20	63,894
23	1829	30-10-13	పి.మద్దిలేటి, డి.నెం.1/89, కోనవుప్పలపాడు గ్రా॥ యాడికి మం.	17.40	47,415
24	1851	10-12-13	జి.రాజశేఖర్‌రెడ్డి S/o శివారెడ్డి పిన్నేపల్లి గ్రామం, యాడికి మండలం.	11.80	38,456
25	1854	13-12-13	జి.బాలపెద్దయ్య S/o జి.రాముడు డి.నెం.15/570, హాస్పిటల్‌కాలనీ, యాడికి	22.80	82,444
26	1889	27-6-14	కె.చెన్నారెడ్డి S/o పుల్లారెడ్డి డి.నెం.10/116, మార్కెట్‌కాలనీ, యాడికి	40.00	1,18,695
27	1897	8-7-14	జి.యువరాజు S/o జి.నాగరాజు చెన్నకేశవస్వామి కాలనీ, యాడికి	29.30	83,798
28	1921	7-8-14	పి.పురుషోత్తం S/o పి.ఆదినారాయణ డి.నెం.15/785, చెన్నకేశవస్వామికాలనీ, యాడికి	19.00	55,180
29	1931	19-8-14	దూదేకుల గౌస్‌పీరా S/o హుసేనప్ప డి.నెం.15/466, హాస్పిటల్ కాలనీ, యాడికి	35.70	1,00,057
30	1935	19-8-14	వి.రమేష్ S/o వి.సి.కంబగిరి చింతలాయపల్లి గ్రా॥, యాడికి మండలం.	20.50	54,902
31	1964	10-9-14	దాసరి బాలకృష్ణ S/o డి.రంగనాయకులు డి.నెం.10/107, మార్కెట్‌వీధి, యాడికి	52.00	1,35,653

షరతులు - నిబంధనలు: 1. వేలం నందు పాల్గొనదలచిన వారు. రూ.10,000/- ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2. హెచ్చు పాటదారుడు అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3. నగల బరువుకు, నాణ్యతకు బ్యాంకు వారికి పూచీ లేదు. 4. ఖాతాదారుల్లో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 5.ఏ విధమైన కారణము చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలము వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 6. వేలం పాటలో పాల్గొనదలచినవారు ఫొటో గుర్తింపు కార్డుతో రావలెను. 7. వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తమునకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తము రాబట్టుకొనబడును. 8. ఇందలి ఖాతాదారులకు ఎవరికైనా మిగతా అప్పులు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. 9.ఈ ప్రకటనకయ్యే ఖర్చు పైన తెలిపిన ఖాతాదారుల నుండి వసూలు చేయబడును. **గమనిక:** ఏవిధమైన కారణం చూపకుండానే షరతులు మార్చుకొనుటకుగానీ, వేలం వాయిదా వేయుటకుగానీ, వేలం రద్దు చేయుటకు గానీ బ్యాంకు మేనేజర్ గారికి పూర్తి అధికారం కలదు. 10. వ్యాట్ మరియు ఇతర ట్యాక్స్‌లు వేలందారుడే భరించవలెను. 11. నోటీసు మీకు చేరని యెడల ఇదే నోటీసుగా భావించి రావలసిందిగా కోరడమైనది.

సం/- బ్రాంచి మేనేజర్



యువతులకు కంప్యూటర్ రంగంలో శిక్షణ

యువతకు చేయూత..

ఉజ్వల భవిత..

✦ వివిధ రంగాల్లో శిక్షణ.. 3,074 మందికి ఉపాధి
✦ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అల్ట్రాటెక్ పరిశ్రమ కృషి

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంత సంపాదించామన్నది కాదు.. ఎంతమందికి సాయం చేశామన్నదే ముఖ్యం. ఏదో చేయాలి కదా... తప్పదన్నట్లు కాకుండా.. మానవతా దృక్పథంతో పనిచేస్తే వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపొచ్చు. అదే పని చేస్తోంది మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం. యువతలో నైపుణ్యాలను అభివృద్ధి పరచడమే కాకుండా వారికి ఉపాధి మార్గాలను చూపిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఈ శిక్షణ యువతకు తోడ్పాటునందిస్తోంది. దీంతో ఆ కుటుంబాలు అభివృద్ధి పథాన నడుస్తున్నాయి.

తాడిపత్రి మండల పరిధిలో బుగ్గ గ్రామం వద్ద అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం ఉంది. అల్ట్రాటెక్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లోని యువతకు, మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. మూడేళ్లుగా సీజన్‌కు అనుగుణంగా వివిధ రంగాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. జనపనార


జనపనారతో సంచులు తయారు చేస్తున్న మహిళలు

సంచుల తయారీపై 63 మందికి శిక్షణ ఇచ్చారు. వారు ఇప్పుడు నెలకు రూ. 4,500 సంపాదిస్తున్నారు. కర్మాగారానికి సంబంధించిన కార్మికులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు స్థానిక 43 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వారు నెలకు రూ.6 వేలు సంపాదిస్తున్నారు. అలాగే కంప్యూటర్ శిక్షణ ద్వారా 252 మంది నెలకు రూ.5 వేలు ఆదాయం గడిస్తున్నారు. టైలరింగ్‌లో 1,160 మందికి శిక్షణ ఇచ్చారు. వీరికి స్వయం ఉపాధి ద్వారా నెలకు రూ.4 వేలు ఆదాయం వస్తోంది. 54 మందికి గార్మెంట్స్, జీన్స్ దుస్తులు కుట్టడంలో శిక్షణ ఇచ్చారు. వీరు నెలకు రూ. 4,500 ఆర్జిస్తున్నారు. కర్మాగారం సహకారంతో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళా ద్వారా 1502 మంది యువతీ, యువకులు ఎంపికయ్యారు. వీరంతా నెలకు రూ.9 వేల నుంచి రూ.10 వేల వరకు సంపాదిస్తున్నారు. ఇప్పటి దాకా 3,074 మంది వివిధ శిక్షణ తీసుకుని 'అల్ట్రాటెక్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫౌండేషన్'తో పాటూ వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలు అభివృద్ధి పథంలో నడిచేందుకు దోహదపడుతున్నారు.

ముగ్గురు పిల్లల్ని చదివిస్తున్నాను..



మాది తాడిపత్రి మండలం భోగసముద్రం గ్రామం. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నా భర్త కూలీగా ఇదే కర్మాగారంలో నెలకు రూ.8 వేలు సంపాదిస్తున్నారు. నేను వ్యవసాయ కూలీ పనులకు వెళుతూ నెలకు రూ.3 వేలు సంపాదించేదాన్ని. ఈ సంపాదనతో కుటుంబ పోషణ, పిల్లలను చదివించడం చాలా కష్టంగా ఉండేది. దీంతో నేను ఈ ఫౌండేషన్‌లో దుస్తులు కుట్టడంలో 60 రోజులు శిక్షణ తీసుకున్నా. ఇప్పుడు నెలకు రూ.6 వేలు సంపాదిస్తున్నాను. ముగ్గురి పిల్లల్ని చదివించడం సాధ్యం అవుతోంది.

- చంద్రకళ

సమాజ సేవ మా బాధ్యత

మా కర్మాగారం చుట్టూ ఉన్న గ్రామాలను, ప్రజలను అభివృద్ధి చేయడం మా బాధ్యతగా తీసుకున్నాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే చాలు ఇక మా బాధ్యత తీరిపోయింది అని ఎప్పుడూ భావించలేదు. ఒక గ్రామ ప్రగతి కుటుంబాలు అభివృద్ధి చెందినప్పుడే సాధ్యం. అందుకే సామాజిక దృక్పథంతో వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తూనే ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం.



- జి.మురళీకృష్ణ, అల్ట్రాటెక్ సిమెంట్ యూనిట్ ప్రధానాధికారి

వ్యవసాయ కూలీ పనులు లేక...

మాది అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం సమీపంలోని అయ్యవారిపల్లి తండా. మా కుటుంబంలో అమ్మా, నాన్న, నేను ముగ్గురం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లేవాళ్లం. ఇటీవల సరైన వర్షాలు లేకపోవడంతో కూలి పనులు లేక అందరం ఇంటి వద్దనే ఉన్నాం. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురై జీవనం చాలా కష్టతరంగా మారింది. దీంతో ఇక్కడ దుస్తులు కుట్టడంలో శిక్షణా తరగతులకు హాజరవుతున్నా. శిక్షణ అనంతర ఉపాధి కూడా ఇక్కడే లభించడం చాలా సంతోషంగా ఉంది.



- ఫాతిమా, అయ్యవారిపల్లి తండా

అమ్మలా లాలన.. నాన్నలా పాలన..

✦ అభాగ్యులకు అండగా అగాపే అనాథాశ్రమం ✦ వందలాది చిన్నారుల జీవితాలకు భరోసా

వారంతా విధివంచితులు... కొంతమంది అమ్మలను, మరికొందరు తండ్రులను కోల్పోయారు. ఇంకొందరు అమ్మానాన్నలను పోగొట్టుకున్నారు. అమ్మఒడిలో ఒదిగి మారాం చేస్తూ గోరుముద్దలు తినాల్సిన చిన్నారులు ఎందరో అనాథలుగా మారారు. అయితేనేం.. అనాథలు, అభాగ్యులకు నేనున్నానంటూ ముందుకొచ్చారు సి.హెచ్.జోసెఫ్. రైడ్స్ సేవా సంస్థను స్థాపించి అండగా నిలిచారు. అమ్మానాన్నలను మరిపిస్తున్నారు. అనాథలుగా మిగిలిపోతున్న చిన్నారులను చేరదీస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. **- న్యూస్‌టుడే, గుత్తి**

గుత్తి పట్టణానికి చెందిన సీహెచ్ జోసెఫ్ సామాజిక కార్యకర్తగా పని చేసేవారు. భార్య ఉపాధ్యాయురాలు. జోసెఫ్ రైడ్స్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి గుత్తి, కర్నూలు జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ వచ్చేవారు. దళితుల హక్కుల కోసం పనిచేశారు. హెచ్ఐవీపై పెద్దఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమయంలో ప్రాణాంతక వ్యాధి బారినపడినవారు తామెలాగో మరణిస్తామన్న భావనతో పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లి చేసేవారు. ఇది గమనించిన జోసెఫ్ బాల్య వివాహాలు నేరం అంటూ వారిని హైదరాబాద్‌లోని అనాథాశ్రమానికి పంపేవారు. అయితే తల్లిదండ్రులు అంతదూరం వెళ్లి పిల్లలను చూసేందుకు వ్యయప్రయాసాలకు లోనయ్యేవారు. దీంతో ఆయన ఆలోచించి ఇక్కడే సొంతంగా ఒక అనాథాశ్రమాన్ని నెలకొల్పారు. అలా 2007 ఆగస్టు 17న సంస్థ అనాథల కోసం అగాపే పేరుతో వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు.


చదువుకొంటున్న బాలికలు

ఆర్డీటీ సాయం... స్థానికుల సహకారం

జోసెఫ్ సేవలను గుర్తించిన ఆర్డీటీ సంస్థ చిన్నారుల వసతి కోసం విదేశీయుల విరాళంతో వసతి గృహాన్ని నిర్మించింది. దీంతో ప్రస్తుతం ప్రతి సంవత్సరం వందమంది అనాథలను చేర్చుకుంటూ వారి ఉన్నతికి పాటుపడుతున్నారు. పాఠశాలల్లో చేర్పించి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నారు. గతంలో స్థానికులు అనేక మంది ఇదివరకు పుణ్యం కోసం దేవాలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకుని హుండీల్లో కానుకలు వేసేవారు. ఇప్పుడు వారిలో మార్పు వచ్చింది. వివాహ, పుట్టినరోజు వేడుకలు అనాథల మధ్య చేసుకుంటున్నారు. వారికి స్వయంగా వంటకాలను తయారు చేయించి వారే వడ్డించి సంతృప్తి చెందుతున్నారు. దుస్తులు పంపిణీ చేస్తున్నారు. వసతి గృహానికి నిత్యావసరాలను ఇస్తున్నారు.



అగాపే అనాథ ఆశ్రమం

ఎంతో సంతృప్తిని ఇస్తోంది



అనాథలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పిస్తున్నాం. విద్యాబుద్ధులు చెప్పిస్తున్నాం. వారి ఉన్నతికి పాటుపడుతున్నాం. ఉచిత వసతితోపాటు విద్యను చెప్పిస్తున్నాం. ఎంతో వ్యయంతో కూడుకున్న పనైనా భయపడకుండా తొలుత వసతి గృహం ఏర్పాటు చేశాను. నెలకు రూ.1.40 లక్షల వరకు ఖర్చు వస్తోంది. దాతలు, స్థానికులు సహకరిస్తున్నారు. ఎంతోమంది అనాథలకు సేవ చేస్తున్నామన్న విషయం ఎంతో సంతృప్తి ఇస్తోంది. జిల్లాలోని అనాథ పిల్లలతోపాటు పొరుగున ఉన్న కర్నూలు జిల్లా డోన్ నుంచి కూడా ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. చివరివరకు వసతి గృహాన్ని నిర్వహిస్తా. **- జోసెఫ్, అగాపే అనాథాశ్రమం, గుత్తి**

ఉన్నత చదువులు

ఇక్కడి వసతి గృహంలో ఆశ్రయం పొందిన ఓ బాలిక ఇంజినీరింగ్ చదువుతోంది. ఆమెకు అమ్మానాన్నలు లేరు. మరో యువకుడు నెల్లూరు జిల్లా గూడూరులోని ఆదిశంకర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. మరో యువకుడు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఇలా అనేక మంది అనాథల ఉజ్వల భవిష్యత్తుకు సంస్థ బాటలు వేస్తోంది. వారిని ప్రయోజకులను చేస్తోంది. ప్రస్తుతం ఉన్న 100 మంది విద్యార్థుల్లో 80 మంది ఆరు నుంచి పదోతరగతి వరకు చదువుకుంటున్నారు. 20 మంది ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్నారు.


అంగన్‌వాడీ.. సరికొత్త ఒరవడి..

అంగన్‌వాడీలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి, ఆంగ్లంలో బోధన చేయించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందుకు తగ్గట్టు రామగిరిలోని కేంద్రాన్ని ముస్తాబు చేశారు. ఇక్కడి గోడలకు ఆకర్షించే బొమ్మలు, భవనం బయట, వెలుపల రంగులు వేశారు. వివిధ బొమ్మలను తీర్చిదిద్దారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- ఈనాడు, అనంతపురం



అందమైన అంగన్‌వాడీ భవనం


బొమ్మలు భలే..


గోడ నిండా.. ఆకట్టుకునేలా..

తూటాల పల్లెల్లో.. ప్రగతి మల్లెలు

✦ గ్రామస్థుల్లో మార్పు..
ఉద్యోగాలపై యువత చూపు
✦ ఆదర్శంగా నిలుస్తోన్న నాగసముద్రం గ్రామం


పచ్చదనం నడుమ నాగసముద్రం

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : గతంలో ఆ గ్రామం పేరు చెబితే చాలు.. చుట్టుపక్కల పల్లెల్లో హడల్. అక్కడ నక్సలైట్లు ఉంటారని.. నిత్యం గొడవలు పడుతుంటారని భయపడేవారు. ఆ గ్రామానికి వెళ్లాలన్నా... గ్రామప్రజలకు అప్పుగా డబ్బులు ఇవ్వాలన్నా జంకేవారు. కాలంతోపాటు పరిస్థితీ మారింది. గ్రామస్థుల ఆలోచనల్లోనూ మార్పు కనిపించింది. ఒకప్పుడు నక్సలిజానికి పేరుగాంచిన ఊరు ప్రస్తుతం ప్రశాంతతకు మారుపేరుగా నిలుస్తోంది. పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. ఎంతోమంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ప్రజలు ఎటువంటి గొడవలు లేకుండా ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. అదే గుంతకల్లు మండలంలోని నాగసముద్రం గ్రామం.

నాగసముద్రం గ్రామంలో దాదాపు 800 కుటుంబాలు, 3500 పైగా జనాభా ఉన్నారు. గ్రామం చుట్టుపక్కల కొండలు గుట్టలు ఎక్కువగా ఉండటంతో 20 మందిదాక నక్సలైట్లు ఉండేవారు. గ్రామంలో నిత్యం గొడవలు జరిగేవి. ఎవరైనా అప్పు ఇస్తే తిరిగి ఇవ్వకుండా నక్సలైట్లకు చెప్పి పంచాయితీలు చేసి డబ్బులు ఎగ్గొట్టేవారు. దీంతో ఈ గ్రామస్థులకు ఎవరూ అప్పు ఇచ్చేవారు కాదు. గ్రామంలో ఉండే యువకులకు నక్సలైట్లు మాయమాటలు చెప్పి వారిని ఉద్యమంలోకి నడిపించేవారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజీని పేల్చివేసి...

తమ కార్యకలాపాల గురించి కొందరు వ్యక్తులు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నారని గ్రహించిన నక్సలైట్లు 1998 జనవరి నెలలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను బాంబులు వేసి పేల్చివేశారు. ప్రభుత్వానికి దాదాపు రూ.30 లక్షల ఆస్తి నష్టం వచ్చింది. దీంతో దాని పక్కనే ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును అధికారులు గుంతకల్లుకు మార్చివేశారు. ఈ పరిస్థితుల్లో ఆ గ్రామానికి పాఠాలు చెప్పడానికి వెళ్లాలన్నా ఉపాధ్యాయులు భయపడేవారు. అలా దాదాపు 2008 సంవత్సరం వరకు నక్సలైట్ల ప్రభావం ఉండేది.

పిల్లల చదువులపై దృష్టి...

ఉద్యమం, గొడవల జోలికి వెళితే కుటుంబాలు నాశనం అవుతాయని, భార్యాపిల్లలు అనాథలుగా మిగులుతారని గ్రామస్థులు గుర్తించారు. పిల్లలను చదివిస్తే తమతోపాటు ఊరు కూడా బాగుపడుతుందని భావించారు. చదువుకు ప్రాధాన్యం ఇచ్చారు. వారి శ్రమ ఫలించింది. ప్రస్తుతం ఆ గ్రామంలో 3 ఉపాధ్యాయులు, ఒక ఎస్సై, 7 మంది సైనికులు, ఇద్దరు కానిస్టేబుళ్లు, 8 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సేల్స్ ట్యాక్స్, రైల్వే, వ్యవసాయశాఖల్లో ఒక్కొక్కరు చొప్పున ఉద్యోగం చేస్తున్నారు. పొలాలు ఉండే రైతులు వ్యవసాయం చేసుకుంటూ, లేనివారు కూలీ పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో 2800 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం దాదాపు 2500 ఎకరాలు పంటలతో పచ్చగా కళకళలాడుతున్నాయి. ప్రస్తుతం మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, తపాలా కార్యాలయం, 3 అంగన్‌వాడీ కేంద్రాలు, రెండు ప్రైవేట్ పాఠశాలలు, తాగునీటి ప్లాంటు, పశువుల ఆసుపత్రి, విద్యుత్తు ఉపకేంద్రం ఉన్నాయి. ప్రతి ఇంట్లో విద్యార్థులు ఉన్నారు. ఏటా కదిరప్పస్వామి ఉత్సవాలను ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తారు.

గ్రామంలో ఉండాలంటే భయపడేవారు



ఒకప్పుడు నక్సలైట్లకు భయపడి ప్రజలు గ్రామంలో ఉండేవారు కాదు. యువతకు మాయమాటలు చెప్పి వారి వెంట తీసుకెళ్లేవారు. ప్రస్తుతం గ్రామంలో నక్సలైట్లు లేరు. ఎటువంటి గొడవలు లేవు. ఎంతో మంది వ్యక్తులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. యువత చదువుపై ఆసక్తి చూపుతున్నారు. గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది.

- మునిస్వామి, ఉపాధ్యాయుడు



గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

చిన్నూరు క్షీర సాగరం..!

✦ ప్రత్యామ్నాయ ఉపాధి రంగాన్ని ఎంచుకున్న రైతులు
✦ పాడి పరిశ్రమతో చక్కటి లాభాలు


పాలు పితుకుతున్న పాడి రైతు

చిన్నూరు (ధర్మవరం పట్టణం), న్యూస్‌టుడే: జిల్లాలో కరవు ఏటికేడు విలయతాండవం చేస్తోంది. దీని కోరల్లో చిక్కుకుని రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. నేలతల్లిని నమ్ముకున్న రైతుబిడ్డలు అప్పులు చేసి పంటసాగు చేస్తే నష్టాలే చవిచూడాల్సి వస్తోంది. లాభాల రుచి ఎరగడం గగనంగా మారింది. భూగర్భ జలాలు అడుగంటడంతో బావులు, చెరువులు వెలవెలబోతున్నాయి. తాగడానికి గుక్కెడు నీరూ కరవై.. వలసలే శరణ్యం అనుకున్న వేళ వారికి పాడి సంపద ఆపన్నహస్తం అందించింది. ఫలితంగా పాడి పెంపకాన్నే ఉపాధిగా మలచుకుని లాభాలు ఆర్జిస్తున్న ధర్మవరం పరిధిలోని చిన్నూరు గ్రామ రైతుల విజయ గాథ.

చిన్నూరు గ్రామంలో దాదాపు 300 కుటుంబాలు ఉన్నాయి. ఇటీవలే ఈ గ్రామం పురపాలకశాఖ పరిధిలోకి వచ్చింది. ఇక్కడివారు అధికశాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామం పట్టణానికి సమీపంలో ఉండటంతో కొందరు అక్కడకు కూలీ పనులకు వెళ్తుంటారు. కొంతకాలంగా వర్షాలు సకాలంలో కురవకపోవడంతో సాగు చేసిన పంట చేతికందకుండా పోయింది. బోర్లలో నీటి మట్టం తగ్గిపోయి పొలాలు బీళ్లుగా మారాయి. ఈ నేపథ్యంలో దాదాపు వంద కుటుంబాలు ప్రత్యామ్నాయం వైపు దృష్టి సారించాయి. పశుపోషణకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంట్లోనూ 2 నుంచి 10 గేదెలు, ఆవుల పెంపకం చేపట్టారు. దాదాపు ఆ గ్రామంలో 500 పైగా గేదెలు, ఆవులు ఉన్నాయి. ప్రతిరోజు పాల ఉత్పత్తి ద్వారా ఒక్కొక్కరు రూ. 12 వేల ఆదాయం ఆర్జిస్తున్నారు. ఇప్పుడిప్పుడే పాడి సంపదను మరింత పెంచుకుంటూ కరవును జయిస్తున్నారు.


గేదెల మేత కోసం తీసుకొస్తున్న గడ్డిమోపు

వనరులు లేకపోయినా...

స్థానికంగా పశుగ్రాస వనరులు లేవు. కానీ, ధర్మవరం పట్టణంలో వదలిన మురుగు నీరంతా ఈ గ్రామ చెరువు కట్టకిందకు చేరుతుంది. ఇక్కడ భూమి ఉన్న రైతులు పశుగ్రాసం పెంచుతున్నారు. ఆ గడ్డిని ఇతర రైతులు ఎకరాకు రూ.40 వేలు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆరు నెలలకు చేతికొస్తుంది. తర్వాత దీన్ని కోసి మోపులు కట్టి తీసుకెళ్లి పశువులకు మేతగా వేస్తున్నారు. పాడి సంపద లేని ఇతర గ్రామస్థులు చేనేత, నిర్మాణ రంగాల్లో స్థిరపడ్డారు.

నాన్నకు తోడుగా



మా తల్లిదండ్రులు వ్యవసాయం చేసి నన్ను ఎంబీఏ వరకు చదివించారు. ఈ విద్యార్హతతో పట్టణాల్లో ఉద్యోగాలకు వెళితే అరకొర వేతనాలు ఇస్తున్నారు. దీనికంటే అందరితో ఉండి పాడి పరిశ్రమపై దృష్టి సారించాలనుకున్నాను. మాకు నాలుగు గేదెలున్నాయి. రోజుకు 20 లీటర్ల పాలను పట్టణానికి తీసుకెళ్లి లీటరు రూ.40 చొప్పున విక్రయిస్తున్నాను. నెలకు రూ.20 వేల ఆదాయం వస్తోంది. పశుగ్రాసం, దాణా ఖర్చులు పోను మిగిలిన సొమ్ముతో హాయిగా జీవిస్తున్నాం.

- పవన్‌కుమార్, ఎంబీఏ

పురోగతి ఇదేనా?




మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఇప్పటికే పలు దఫాలుగా టెలికాన్ఫరెన్సు, వీడియో కాన్ఫరెన్సుల్లో పదే పదే చెప్పా. అయినా అధికారుల తీరులో మార్పు రాలేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. పురోగతి లేకపోతే సహించనని కలెక్టర్ వీరపాండియన్ హెచ్చరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై శనివారం కలెక్టరేట్ నుంచి అన్ని మండలాల అధికారులతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులను వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో భాగస్వాములను చేశాం. ఒక్కో అధికారికి రెండు, మూడు పంచాయతీలను అప్పగించాం. లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని చెప్పా. అయినా పురోగతి చూస్తే అధ్వానంగా ఉందని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యంతో ముందుకెళితేనే ఏ పనైనా సాధ్యమవుతుందన్నారు. వీసీలో రెండో జేసీ సయ్యద్‌ఖాజా, ఎస్ఈలు హరేరాంనాయక్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

నీరులేని బోర్లను మూసేయండి

జిల్లాలోని నీళ్లులేని బోరు బావులను తక్షణమే మూసివేయాలని సంయుక్త కలెక్టర్ రమామణి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి అన్ని మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,15,441 బోరు బావులున్నాయని, అందులో 49,681 బావులు నీరు లేక నిరుపయోగంగా ఉన్నట్లు చెప్పారు. తక్షణమే నీళ్లులేని బోరు బావులను మూసివేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వీఆర్వో, వీఆర్ఏలు సంయుక్తంగా గ్రామాల వారీగా సర్వే చేసి వివరాలను అందజేయాలన్నారు. పనిచేస్తున్న బోరు బావులన్నింటినీ జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి

నేటి బాలలే దేశ భవిష్యత్తు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి

మూడోరోడ్డు(అనంతపురం), న్యూస్‌టుడే: బాలలే దేశ భవిష్యత్తు.. వారి భవితకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తెలిపారు. జిల్లా న్యాయ సేవాసదన్‌లో శనివారం బాలల హక్కులపై పోలీసు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. బాలికల అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించాలన్నారు. బాలబాలికల సంరక్షణలో పోలీసులతో పాటు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు విశేషంగా కృషి చేయాలని సూచించారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ బాలల ఔన్నత్యానికి పోలీసు శాఖ పలు కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రమణ్యకుమార్ మాట్లాడుతూ బాలల చట్టాలను ప్రస్తుత పరిస్థితుల్లో ఎలా అమలు చేయాలో వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాల కార్మికులు, వీధి బాలలు తదితర అంశాలపై అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో సీఐ, ఎస్సైలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీమదనురే పురస్కారానికి అవకాశం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: శ్రీమదనురే పురస్కారానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని హిందీ సేవాసదన్ వ్యవస్థాపకులు గైబువల్లీ తెలిపారు. హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకుని హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో దక్షిణభారత స్థాయిలో అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. హిందీ భాషకు విశేష కృషి చేసిన ఇద్దరికి వేర్వేరుగా అవార్డు ప్రదానం చేస్తారు. సెప్టెంబరు 2వ తేదీలోగా అనంతపురం సాయినగర్‌లోని మొదటి క్రాస్‌లో ఉన్న హిందీ సేవాసదన్ కార్యాలయానికి దరఖాస్తు నేరుగా లేదా పోస్టు ద్వారా పంపవచ్చు.

ఒకటిన స్వచ్ఛ విద్యాలయ అవార్డు స్వీకరణ

కొడిగెనహళ్లి(పరిగి) న్యూస్‌టుడే: స్వచ్ఛ విద్యాలయ అవార్డును సెప్టెంబరు ఒకటిన స్వీకరించనున్నట్లు మండల పరిధిలోని ఏపీఆర్ఎస్ కొడిగెనహళ్లి ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాఠశాలను రెండు అవార్డులు వరించాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఎక్సలెంట్, జాతీయస్థాయిలో వెరీగుడ్ అవార్డుతోపాటు రూ.50 వేలు ప్రకటించారన్నారు. దిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అవార్డు అందిస్తారన్నారు. ప్రోత్సాహక నగదు మొత్తాన్ని పాఠశాలలో శుభ్రత కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టేందుకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

పరిశ్రమల్లో మార్పులపై కార్యశాల

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు కార్యశాల జరిగింది. ఐటీ పరిశ్రమల్లో వస్తున్న విప్లవాత్మకమైన ఆలోచనా ధోరణులపై నిర్వహించిన కార్యశాలకు పలువురు విద్యార్థులు హాజరయ్యారు. ఐటీ నిపుణులు తరుణ్‌కుమార్, రాముమాలోత్ హాజరై ఐటీ పరిశ్రమల్లో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. ఆధునిక యుగానికి తగ్గట్టుగా విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. అనేక అంశాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్‌బాబు, విభాగాధిపతి సంధ్యారాణి అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.



శాస్త్రవేత్తల స్వచ్ఛతా ప్రదర్శన

కేవీకేలో ప్రపంచ తేనెటీగల దినోత్సవం

రెడ్డిపల్లి(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: రెడ్డిపల్లి కృషివిజ్ఞాన కేంద్రంలో శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తేనెటీగల కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటల్లో 50 శాతం అదనపు దిగుబడి పెరుగుతుందన్నారు. తేనెటీగల పెంపకం వల్ల పకృతి సిద్ధమైన తేనె ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. తేనె వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పరిష్కరించవచ్చని చెప్పారు. మన జిల్లాలో రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన లేకపోవం వల్ల తేనె సాగుకు రైతులు ముందుకు రావడం లేదన్నారు. అనంతరం శాసతవేత్తల బృందం కేవీకేలో స్వచ్ఛ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యాలయం నుంచి వ్యవసాయ క్షేత్రానికి ప్రదర్శనగా వెళ్లారు. వ్యవసాయ క్షేత్రంలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు తొలగించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా.లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారించవచ్చని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వసుంధర, శాస్త్రవేత్తలు రాధిక ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగులకు మెరుగైన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరింది. జిల్లాలోని 1500 మంది జీడీఎస్ ఉద్యోగుల్లో 90 శాతానికి పైగా సమ్మెలో పాల్గొన్నట్లు అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ కమిటీ నివేదిక సిఫారసులను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నామని, నిరవధిక సమ్మెకు దిగినా కేంద్రంలో చలనం రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

రేపు భారీ ప్రదర్శన: జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్టాఫీసు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు జీడీఎస్ ఉద్యోగులు ఎర్ర జెండాలతో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించనున్నట్లు కృష్ణయ్య యాదవ్ తెలిపారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు.

చర్చలు విఫలం: జాతీయ నాయకులు మహదేవయ్య, ప్రధాన కార్యదర్శి బీవీరావు కేంద్రమంత్రిని కలిసి జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరినట్లు కృష్ణయ్య తెలిపారు. ఆర్థిక మంత్రితో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. తమ సంఘం జాతీయ నాయకులను కమ్యూనికేషన్ల మంత్రి చర్చలకు పిలిచారని, అయితే అసంపూర్తిగా ముగిసినట్లు చెప్పారు.

క్రీడలతోనే ఆరోగ్యం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయమని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. అనంత నగరంలోని జిల్లా క్రీడా ప్రాధికార స్టేడియంలో శనివారం భాజపా యువమోర్చా సారథ్యంలో ఖేలో భారత్‌లో భాగంగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి రిజిస్ట్రార్ హాజరై మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం కలుగుతుందన్నారు. దేశానికి ఆరోగ్యవంతులైన యువత కావాలంటే క్రీడలు అవసరమని చెప్పారు. మరో అతిథి భాజపా జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అవినీతి రహితంగా మార్చాలంటే.. యువతతోనే సాధ్యమన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని యువమోర్చా ఖేలో భారత్‌లో భాగంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తోందన్నారు. అధిక సంఖ్యలో యువత కబడ్డీ ఆడటానికి రావడం సంతోషంగా ఉందని సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్, భాజపా విస్తారక్ వెంకటేశ్వరరావు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఓబులేసు, ఉపాధ్యక్షుడు సయ్యద్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

ఉత్సాహంగా పోటీలు

కబడ్డీ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. సుమారుగా 50 జట్లు పాల్గొంటున్నాయి.

తొలిరోజు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఆత్మకూరు, ఎస్ఎస్‌బీఎన్ కళాశాల జట్లు ముందంజలో ఉన్నాయి. పోటీలను పీఈటీ ప్రసాద్ పర్యవేక్షించారు.

పడని పునాది.. దక్కని ఉపాధి

♦ భూములు పొంది.. పరిశ్రమల ఏర్పాటు మరిచి ♦ ఆర్థిక మండళ్ల పేరుతో భూసేకరణ ♦ ఏళ్లుగా ఎదురు చూపులు



ఏపీఐఐసీ కార్యాలయం

లక్ష్మీనగర్ (అనంతపురం), హిందూపురం, న్యూస్‌టుడే: పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం.. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.. కరవు జిల్లాకు మహర్దశ పట్టిస్తాం.. అంటూ గొప్పలు చెప్పుకొని ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ద్వారా జిల్లాలో భూములు దక్కించుకుని చివరకు చేతులెత్తేశారు. ఏళ్లు గడుస్తున్నా అడుగు ముందుకు వేయలేదు. రైతుల నుంచి సేకరించిన భూములు బీళ్లుగా మారాయి. వాటిని కోల్పోయిన అన్నదాతల జీవనం దయనీయంగా మారింది. నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయి.

ఏళ్లు గడుస్తున్నా తీసుకున్న భూముల్లో కనీసం పరిశ్రమలకు పునాదులు కూడా వేయకుండా కొన్ని సంస్థలు కాలం వెళ్లదీస్తున్నాయి.

పరిశ్రమలు ప్రారంభించని వారి వివరాలు..

- హిందూపురంలోని గోళ్లపురం పారిశ్రామికవాడలో పెన్ బయో కెమికల్స్ సంస్థ పది ఎకరాల భూమిని ఎకరా రూ.23 లక్షల చొప్పున ఏపీఐఐసీకి చెల్లించి 17-06-2015లో తీసుకుంది. పరిశ్రమను నెలకొల్పి 250మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పింది. ఇప్పటి వరకు ఆ సంస్థ పనులు ప్రారంభించ లేదు.
- చిలమత్తూరు వద్ద శెట్టిపల్లిగ్రామ సమీపంలో విట్టల్ ఇన్నో విజన్‌సిటీ సంస్థ 30-04-2014లో 15 ఎకరాల భూమిని ఎకరా రూ.ఏడు లక్షల చొప్పున ఏపీఐఐసీకి చెల్లించి తీసుకుంది. ఇక్కడ ఎలక్ట్రానిక్ సిటీ పేరిట పరిశ్రమను నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారులకు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట లేదు.
- గుత్తి పారిశ్రామికవాడలో వినాయక గ్రానైట్స్ వారు పరిశ్రమ ఏర్పాటుకు 98 ప్లాట్‌ను 2000 డిసెంబరు 21న తీసుకున్నారు. ఎలాంటి పనులు చేపట్టలేదు.
- హిందూపురం పారిశ్రామికవాడలో అనాలాజికల్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ ల్యాండ్-5ను 2007 మార్చి 5న, ప్లాట్‌నంబరు 264ను టెక్ ఇంజినీర్స్ వారు 2012 డిసెంబరులో తీసుకున్నారు. అంతటితోనే నిలిచిపోయారు.
- గుత్తిలోని పారిశ్రామిక వాడలో పవన్ గ్రానైట్స్ టైల్స్ నిర్వాహకులు 2013 జూన్ మూడో తేదీన 37, 38 ప్లాట్లను పొందారు. మొత్తం ఈ ప్లాట్ల విస్తీర్ణం 47 సెంట్లు. ఈ క్రమంలో వీరు గడువులోగా పునాదులు వేసి, మిగిలిన పనులు చేపట్ట లేదు.
- హిందూపురం గ్రోత్‌సెంటర్‌లో ఒక సంస్థ 65.33 ఎకరాలను 26-06-2007లో ఏపీఐఐసీకి ఎకరాకు రూ.2.50 లక్షలు చొప్పున చెల్లించి తీసుకుంది. నిర్దేశిత సమయంలో పరిశ్రమలను నెలకొల్పకపోవటంతో ఏపీఐఐసీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో సదరు యాజమాన్యం న్యాయస్థానాన్ని ఆశ్రయించటంతో ఆ భూమి ఖాళీగా ఉండిపోయింది.
- చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్టు వద్ద రాగమయూరి ఎలెక్ట్రానిక్స్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కిందట శంకుస్థాపన చేశారు. అది ముందుకు అడుగుపడలేదు.
- పరిగి మండలంలో రసాయి ప్రాపర్టీస్ పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు భూములు 1,300 ఎకరాలు సేకరించారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ 250 ఎకరాలు కేటాయించగా, ముంబయికి చెందిన ఓ కంపెనీ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా మరో 1050 ఎకరాలు కొనుగోలు చేసింది. నేటికీ అక్కడ పరిశ్రమలు రాలేదు.

జిల్లాలో 40 వేల ఎకరాల్లో భూ సేకరణకు సర్వే నిర్వహించి 30 వేల ఎకరాలతో సరిపెట్టుకొన్నారు.

పరిహారం కోసం రైతులు.. ఉపాధి కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు.


2105లో ఐటీ పరిశ్రమల కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారులు (దాచిన చిత్రం)

అవకాశాలు అపారం.. ఆచరణదే ఆలస్యం

నియోజకవర్గ కేంద్రంలో పరిశ్రమల స్థాపనకు అపార అవకాశాలున్నా పాలకుల్లో చిత్తశుద్ధిలేమితో ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. మండలానికో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో స్థల పరిశీలన చేయడం విమర్శలకు తావిచ్చింది. నాలుగు నెలల కిందట 101.39 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి రెవెన్యూ విభాగం అప్పగించింది. ఎకరాకు రూ.11.58 లక్షల చొప్పున మొత్తం రూ.12 కోట్లు వెచ్చించారు. పరిశ్రమల స్థాపనకు తొలి అడుగు పడిందని నిరుద్యోగులు సంబరపడ్డారు. పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. – న్యూస్‌టుడే, పుట్టపర్తి గ్రామీణం

ఐదేళ్లలో వచ్చిన దరఖాస్తులు

1. గడిచిన ఐదేళ్లలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి భూములు కేటాయించాలని కోరుతూ ఏపీఐఐసీకి 64 మంది పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్నారు.
2. ఏపీఐఐసీ అర్హులైన వారికి హిందూపురం, గుత్తి, కదిరి, గోల్లపురం తదితర ప్రాంతాల్లో 1717.67 ఎకరాల భూములను కేటాయించింది.
3. వాటిని పొందిన వారిలో 17 మంది కేటాయించిన భూముల్లో పరిశ్రమలు నెలకొల్పి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఉత్పత్తిని ప్రారంభించారు.
4. 16 మంది నిర్మాణ పనులు సాగిస్తుండగా.. 19 మంది సంబంధించి కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు భూములను తీసుకున్నారు.
5. మిగిలిన 12మంది ఇప్పటి వరకు వారికి కేటాయించిన భూముల్లో పునాదులు కూడా తీయలేదు.

॥ ఏళ్లుగా పంట లేదు.. పరిహారమూ లేదు


ఎండిపోయిన దానిమ్మ చెట్లు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలంలోని డి.హీరేహాళ్, హిర్దేహాళ్, ఓబుళాపురం తదితర గ్రామాల్లో 1500 ఎకరాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఏపీఐఐసీ ముందుకొచ్చింది. డి.హీరేహాళ్‌లో 2006లో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి, అవసరమైన భూములు ఇవ్వాలని రైతులు కోరారు. ఎకరా భూమిని రూ.8.20 లక్షల చొప్పున కొనుగోలు చేస్తామని చెప్పారు. నామమాత్రంగా ఉన్న భూములకు రూ.లక్షలు ధర చెప్పటంతో అత్యాశకు పోయి, ఎకరాకు రూ.పది లక్షల నుంచి రూ.25 లక్షలు చెల్లించాలని దాదాపు 200 మంది రైతులు భూములు విక్రయిస్తామని ఏపీఐఐసీకి వినతి పత్రాలిచ్చారు. ప్రభుత్వం దృష్టికి అన్నదాతల డిమాండ్లను తీసుకెళ్లి మధ్యే మార్గంగా ధర నిర్ణయించి భూములు కొనుగోలు చేసి పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామంటూ హామీలు ఇచ్చి అధికారులు వెళ్లారు. 2008లో పారిశ్రామికవాడ ఏర్పాటుకు అవసరమైన భూములు గుర్తించి, వాటిని ఎవరికీ విక్రయించకుండా రాయదుర్గం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైతులు, భూముల వివరాలు ఇచ్చి ఆంక్షలు విధించారు. ఆ తర్వాత ఏ అధికారీ గ్రామాల వైపు తిరిగి చూడలేదు. ప్రభుత్వం భూములను కొనుగోలు చేసి తమకు పరిహారం చెల్లిస్తుందని రైతులు 11 ఏళ్లుగా సాగు చేయలేదు. పంటలు లేక వారి జీవనం దయనీయంగా మారింది.

బీడుగా భూములు


తిమ్మసముద్రంలో పరిశ్రమలకు ఏర్పాటుకు సేకరించిన భూములు

కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రంలో పరిశ్రమల స్థాపనకు 2011 సంవత్సరం నుంచి భూ సేకరణ ప్రారంభించారు. 2014 నాటికి 1023 ఎకరాల భూమిని సేకరించారు. 230మంది రైతులకు రూ.9.65 లక్షలు పరిహారం ఇచ్చి రెవెన్యూ అధికారులు భూమిని స్వాధీనం చేసుకుని ఏపీఐఐసీకి అప్పగించారు. మౌలిక వసతులైన నీళ్లు, రహదారులు లేక పారిశ్రామిక వేత్తలు వెనకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉంటే కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో స్థలాలను సేకరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు దృష్టి సారించి తిమ్మసముద్రం నుంచి కర్ణాటక వైపు రహదారి సౌకర్యం కల్పించి, మౌలిక వసతులు కల్పిస్తే పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

– న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

ఏర్పాటు చేయకపోతే భూములు వెనక్కి



పరిశ్రమలను గడువు లోగా ఏర్పాటు చేయని వారిని ఇప్పటికే గుర్తించి, తాఖీదులు జారీ చేశాం. రెండేళ్లలోపు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉత్పత్తులు ప్రారంభించాలి. భూములు పొందిన పారిశ్రామిక వేత్తలు చర్యలు తీసుకోకపోతే ఏపీఐఐసీ నిబంధనల ప్రకారం వాటిని స్వాధీనం చేసుకుంటుంది. నిబంధనల ప్రకారం ప్రకటన ఇచ్చి కొత్తవారికి కేటాయిస్తాం. కొందరు గడువులోగా పరిశ్రమలు ప్రారంభించకపోయినా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇలాంటి కేసులపై న్యాయస్థానం ఇచ్చే తీర్పు ప్రకారం చర్యలు తీసుకుంటాం.

- రఘునాథ్, జడ్ఎం, ఏపీఐఐసీ

ఈ రెండేళ్లు పరిశ్రమలపై దృష్టి



హిందూపురం పారిశ్రామిక వాడకు ఈ రెండేళ్లలో మరిన్ని పరిశ్రమలు తీసుకువస్తాం. నాన్నగారి ఆశయాలు నెరవేరుస్తాం. నీరు, విద్యుత్తు సమస్య ఉంది. కొద్దిగా జాప్యం అయినా వేలాది మందికి ఉపాధి లభించనుంది. ప్రధానంగా టెక్స్‌టైల్ పరిశ్రమలపై దృష్టి సారించాం. అక్కడ ఇప్పటికే మహిళలకు ఉపాధి చూపుతున్నాం

- నందమూరి బాలకృష్ణ, ఎమ్మెల్యే, హిందూపురం

ఆసక్తి చూపడం లేదు



సరైన మౌలిక సదుపాయాలు లేక తిమ్మసముద్రం భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపడం లేదు. భవిష్యత్తులో జీడిపల్లి నుంచి నియోజకవర్గానికి నీళ్లు వస్తాయి. ఆ క్రమంలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది.

- ఉన్నం హనుమంతరాయచౌదరి, ఎమ్మెల్యే, కళ్యాణదుర్గం

అభిమానం అనంతం

కళాతపస్వి విశ్వనాథ్


చిన్నారుల నృత్యప్రదర్శనలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : అనంత అభిమానుల ఆత్మీయతానురాగాలు మరువలేమని దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, కళాతపస్వి కె.విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని త్యాగరాజ సంగీత సభకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో రెండుపర్యాయాలు అనంతకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి అభిమానులు చూపుతున్న ఆప్యాయత అనంతం అన్నారు. నేటి తరం చిన్నారులు సంగీత, నృత్యకళల్లో దూసుకెళ్తున్నారన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి విశ్వనాథ్ అని, తెలుగు చలనచిత్ర చరిత్ర ఉన్నంతవరకూ సప్తపది, సిరిసిరిమువ్వ, స్వర్ణకమలం, సాగరసంగమం, స్వాతికిరణం, శంకరాభరణం చిత్రాలు నిలిచే ఉంటాయన్నారు. అనంతరం ఇటీవల త్యాగరాజ సంగీతసభలో జరిగిన పాటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్‌కుమార్, త్యాగరాజ సంగీతసభ సభ్యులు జ్ఞానేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, ప్రభాకర్, రామసుబ్బారావు, ఆదరణ రామకృష్ణ, శైలజ, హరిశ్చంద్రరామ, సంపత్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పాటల పోటీల విజేతలతో విశ్వనాథ్

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.

I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్	A) 1870
II) బొంబాయి అసోసియేషన్	B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్	C) 1852
IV) పూనా సార్వజనిక సభ	D) 1851

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.

I) జార్జి యూలె	A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ	B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు	C) నాగ్‌పుర్
IV) పి. ఆనందాచార్యులు	D) కాన్పూర్

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్టు అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ ☐☐☐
2. తాడో ☐☐
3. చదువూ ☐☐
4. ఊరూ ☐☐
5. అందం ☐☐
6. చీకూ ☐☐

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- **వాడపల్లి నవచరణ్ రాయుడు,** గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!





జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.

■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనే పేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

విదేశం... విశేషం!







■ రోమ్, నేపుల్స్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయొలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ ఐదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- **సీప పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవర్, కండక్టర్!

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీతిసింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (దిగ్గజాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌ఫెస్ట్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీతిసింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- యోగామంత్ర (ఉ.6:00)
- గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- హెల్తీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- హోమియో (మ.2:00)
- ఆయుష్ (మ.2:30)
- అందరికీ ఆరోగ్యం (మ.3:00)
- బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
- బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవెనింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నట సామ్రాట్ ఏఎన్నార్, కృష్ణ కుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిబొప్పాయి ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ ఉమెన్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు ఉండలు & ఆపిల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెలంగాణ చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫీ ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 ప్రార్థన సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 మంటారావం, 10-30 లక్ష్యం, 11-00 మంటారావం, 11-30 తెలుగు వెలుగు, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30: నారీ భేరీ: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30 సుభీకమ: హెపటైటిస్ బి, సి... సాయంత్రం: 04-00 మంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతమణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 మంటారావం, 05-30 జౌరా, 06-00 మంటారావం, 06-30 శ్రీనిలయం, రాత్రి: 07-00 మంటారావం, 07-30 ఇది సంగతి, 08-30 ఈటీవీ 360° 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 మంటారావం,11-30 ఇది సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 మంటారావం, 10-30 లక్ష్యం, 11-00 మంటారావం, 11-30 తెలుగు వెలుగు, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30: నారీ భేరీ: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వెంకటరమణ దేవస్థానం, మంజూనుని, కర్ణాటక, సాయంత్రం: 04-00 మంటారావం, 04-30 సుభీకమ: హెపటైటిస్ బి, సి... 05-00 మంటారావం, 05-30 జౌరా, 06-00 మంటారావం, 06-30 శ్రీనిలయం, రాత్రి: 07-00 మంటారావం, 07-30 ఇది సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 మంటారావం, 11-30 ఇది సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

(టీటీడీ) ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-00 శ్రీభక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, సాయంత్రం: 04-30 ఆరుపల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.వి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ మంటానాదం + శ్రీనివాసగద్యం + బావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి టీవీ ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 11-00 వేదం..జీవననాదం, 11-30 సాయంత్రం: 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, రాత్రి: 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రప్రభ.

మా ఉదయం: 07-00 పిల్లిఫెస్ట్, 07-30 విహారి, 08-00 రాశిఫలాలు, 09-00 సినిమా: 24, మధ్యాహ్నం: 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, సాయంత్రం: 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, మధ్యాహ్నం: 02-10 సినిమా : కరెంట్ తీగ, సాయంత్రం: 04-50 సినిమా: రేస్ గుర్రం, రాత్రి: 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా, 11-25 స్పైకిడ్స్ 2 ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంజెన్స్.

WB ఉదయం: 06-00 మార్స్ ఆటాక్, 07-35 లెతల్ వెపన్.

స్టార్ మూవీస్ ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఎస్ ఏజ్: కొలిషన్ కోర్స్, 01-57 ఎక్స్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటెనింగ్ థీఫ్.

స్టార్ గోల్డ్ ఉదయం: 06-45 జిద్దీ, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీఎస్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 80 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్. 12-55 ది హౌజ్ ఆటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

ఒకరికి వేటు, మరొకరికి పోస్టింగ్!

ఈనాడు, అనంతపురం: ఆ మధ్య అనంతపురం నగరంలో విజయనగర్ కాలనీలో రూ.40 కోట్ల విలువైన స్థలం అంశం వివాదంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన కథనాలతో పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించడమే కాకుండా, ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ దేవానంద్‌ను తాజాగా ఇటీవల సస్పెండ్ చేశారని సమాచారం. ఆ స్థలంలో కొంత తన పేరిట జీపీఏ రాయించుకోగా, ఆ విషయం ఉన్నతాధికారులకు చెప్పలేదనేది ఓ ఆరోపణకాగా, ఈ భూమికి సంబంధించిన అసలు వారసులు వచ్చి, భూ యజమానురాలి సమగ్ర వివరాలు పోలీసు ఉన్నతాధికారులకు అందజేశారు. దీనిపై అదనపు ఎస్పీ కరణం మాల్యాద్రితో విచారణ జరిపించగా ఆయన నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ నివేదిక ఆధారంగా దేవానంద్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

● మరోవైపు కీలక క్రికెట్ బుకీతో సంబంధాలు కొనసాగించారని ఆరోపణలు వచ్చిన స్పెషల్ బ్రాంచ్ సీఐ రాజశేఖర్‌ను కొద్ది రోజుల కిందట సస్పెండ్ చేశారు. వాస్తవానికి ఆయన గత ఏడాది నుంచి క్రికెట్ బుకీ నరసింహాతో సంబంధాలు కొనసాగించారనే ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినా.. విజయనగరకాలనీలో వివాదాస్పద స్థలం విషయంలో సీఐ దేవానంద్ పాత్రకు సంబంధించి అసలైన వివరాలు ఇవ్వలేదనే కారణం చూపించారు. ఇప్పటి వరకు సస్పెన్షన్‌లో ఉన్న ఆయనకు ఇటీవలే కర్నూలు వీఆర్‌లో పోస్టింగ్ ఇవ్వగా, తాజాగా అక్కడ జరుగుతున్న నంద్యాల ఉపఎన్నికల విధుల నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

విచారణను నిలిపేయండి

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: ఆకాశ రామన్న ఉత్తరాల ఆధారంగా ఏడీసీసీ బ్యాంకుపై చేపట్టిన విచారణను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షుడు రుష్యేంద్రబాబు, కార్యదర్శి మున్వర్‌బాషా హజరై ప్రసంగించారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ దురుద్దేశంతోనే ఏడీసీసీ బ్యాంకుపై విచారణకు ఆదేశించారని విమర్శించారు. ఆకాశరామన్న ఉత్తరాలను ప్రామాణికంగా తీసుకుని సహకార శాఖ చట్టం 51వ సెక్షన్ కింద విచారణ జరపడం హేయమన్నారు. అకారణంగా వేసిన విచారణను వెంటనే ఆపకుంటే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈనెల 24న డీసీఓ కార్యాలయం ముందు మహాధర్నా చేపడతామన్నారు. విచారణ అధికారి నారాయణస్వామికి సహాయకులుగా ఇద్దరి సహాయ రిజిస్ట్రార్లను పాత తేదీలతో డీసీఓ ఎందుకు నియమించారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ విచారణ వల్ల ఎంతోమంది ఉద్యోగులు ఇబ్బంది పడటంతో పాటు బ్యాంకు ప్రతిష్ఠ దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు సుఖదేవబాబు, జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి జానకిరామిరెడ్డి, అనంత పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలే యువతను నడిపిస్తాయి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: మార్కులతో ఉద్యోగాలు వచ్చే రోజులు పోయాయని, నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయని పలువురు పేర్కొన్నారు. ఎస్కేయూలోని పూలే భవనంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్కేయూలోని ఇంజినీరింగ్, ఔషధ కళాశాలల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు-నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంజినీరింగ్ పట్టభద్రులకు 10 నుంచి 15శాతం మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని, అవసరమైన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. ఇంజినీరింగ్ తర్వాత విద్యార్థులు ఐటీ, సాఫ్ట్‌వేర్‌తో పాటు ఇంజినీరింగ్ సర్వీసెస్ వైపు వెళ్లవచ్చన్నారు. ఇతర దేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, అమెరికన్ ప్రోగ్రెసివ్‌కు చెందిన రత్నాకర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు రామవేంద్రరావు పాల్గొన్నారు.

మెప్పించు వారెవ్వరు!

(మొదటి పేజీ తరువాయి) ఆమోదం పొందే యత్నం చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఓ ప్రజాప్రతినిధి మాత్రం.. ఇది కీలకమైన సబ్‌డివిజన్ కావడం, వచ్చే ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని ఐపీఎస్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి, డీజీపీని ప్రత్యేకంగా కోరినట్లు తెలిసింది. దీంతో ఏం జరుగుతుందనేది చూడాల్సి ఉంది.

● ఇక కదిరిలో సైతం ఇద్దరు నాయకుల మధ్య పోరు ఉంది. ఎమ్మెల్యే చాంద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మధ్య విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి ఆమోదం పొందగలిగే వారే పోస్టింగ్ దక్కించుకునే అవకాశం ఉంటుంది.

జిల్లా కేంద్రంపై ఆసక్తి...

ఇవే కాకుండా జిల్లా కేంద్రంలో ఉన్న సబ్‌డివిజన్ కూడా అత్యంత కీలకమైనదే. ఇక్కడ కూడా త్వరలో కొత్త డీఎస్పీని నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. నంద్యాల ఎన్నికలు ముగిసిన వెంటనే జరిగే డీఎస్పీల బదిలీల్లో అనంతపురానికి కొత్త డీఎస్పీని నియమించనున్నట్లు సమాచారం. దీంతో ఈ స్థానం కోసం కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, అమాత్యులు.. ఇలా అందరి మన్ననలు పొందుతూ పనిచేయాల్సి ఉంటుంది. దీంతో ఈ కీలకమైన సబ్‌డివిజన్‌కు ఎవరు వస్తారనేది కూడా ఆసక్తిగా మారింది. అమరావతిలో ఓ విభాగంలో పనిచేస్తున్న అధికారి ఇక్కడి పోస్టింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

తాడిపత్రి మాటేమిటి?..

ఇక తాడిపత్రి సబ్‌డివిజన్‌లో ప్రస్తుతమున్న డీఎస్పీపై అందరిలోనూ మంచి అభిప్రాయం ఉంది. అయితే ఆయన ఇక్కడ రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను కొనసాగిస్తారా? బదిలీ చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. కొద్ది రోజుల కిందట తొలివిడత డీఎస్పీలను బదిలీ చేసే ముందు ఆరు డీఎస్పీలను అమరావతికి పిలిచి పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడారు. అలా పిలిచిన వారిలో ప్రస్తుత తాడిపత్రి డీఎస్పీ చిదానందరెడ్డి కూడా ఉన్నారు. దీంతో ఆయనకు బదిలీ ఉంటుందని భావించారు. అయితే ఆయనను బదిలీ చేయలేదు. తాజాగా జరిగే బదిలీల్లో ఆయనకు స్థానచలనం ఉంటుందా? లేదా? చూడాల్సి ఉంది. అదే జరిగితే కొత్తగా వచ్చే అధికారికి అక్కడి ప్రజాప్రతినిధుల ఆశీస్సులు తప్పనిసరి.

రజకుల సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న నాయకులు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రజకుల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామని రజకవృత్తిదారుల సమాఖ్య నాయకులు తెలిపారు. శనివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమాఖ్య మహాసభల్లో చర్చించిన తీర్మానాల గురించి వివరించారు. ఎన్నికల ముందు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని చంద్రబాబు చెప్పారని, ఇప్పటివరకు ఆదిశగా చర్యలు చేపట్టలేదన్నారు. ఇళ్లులేని రజకులకు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. దోబీఘాట్‌లను ఏర్పాటు చేసి, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. రజకుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి విరివిగా రాయితీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లా సభల్లో రజకవృత్తిదారుల సమాఖ్య నూతన కమిటీని ఎంపిక చేసినట్లు వివరించారు. సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఆదినారాయణ, అధ్యక్షుడు లింగమయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు సత్యమయ్య, ఆదినారాయణ, సుంకన్న, రంగయ్య, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణతో పాటు పలువురిని ఎంపిక చేశారు.



సత్యసాయి సమాధిని దర్శించుకున్న ఏపీ, కర్ణాటక మంత్రులు




కేర్ ఆసుపత్రి డైరెక్టర్ సోమరాజుకు అవార్డు అందజేస్తున్న మంత్రులు

సత్యసాయి వైద్యసేవలు మరింత విస్తృతం



ట్రస్టు సభ్యుడు డాక్టర్ మోహన్‌కు అవార్డు అందజేత



ప్రసంగిస్తున్న కేర్ ఆసుపత్రి డైరెక్టర్ సోమరాజు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి. ప్రేమతో సత్యసాయి వైద్యసేవలను మరింత విస్తృతం చేద్దామని సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్‌పాండే పిలుపునిచ్చారు. శనివారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి జాతీయ వైద్య సమ్మేళన సదస్సు జరిగింది. సత్యసాయి మహాసమాధిని వివిధ రంగుల పుష్పాలతో అలంకరించారు. ఉదయం 7.45 గంటలకు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. సదస్సులో నిమీష్‌పాండే మాట్లాడుతూ సత్యసాయి చూపిన ప్రేమతో కూడిన సేవల్లో భాగస్వామ్యులు కావడం అభినందనీయన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రథమంగా సత్యసాయి ధన్వంతరి అవార్డులను ఇస్తున్నామన్నారు. సత్యసాయి విద్య, వైద్యం, తాగునీటి రంగాలకు పెద్దపీట వేశారని, సత్యసాయి చూపిన సేవమార్గంలో కోట్లాది మంది భక్తులు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు సొంత నిధులతో బృహత్తర సేవలో భాగస్వామ్యం వహించడం, సత్యసాయి బోధనలను ఆచరించడంతోనే సాధ్యమవుతుందన్నారు. కేర్ ఆసుపత్రి డైరెక్టర్ సోమరాజు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ప్రజలకు అందుతున్న సేవల పట్ల అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వైద్య వృత్తి ప్రస్తుతం సవాల్‌తో కూడుకొని ఉందన్నారు. సత్యసాయి వైద్యసేవలను టెంపుల్ ఆఫ్ హీలింగ్‌ను ప్రతిబింబిస్తున్నాయన్నారు. 1950 నాటి వైద్యశాస్త్ర అధ్యయనంలో సాంకేతిక జ్ఞానం మానవ అవగాహనతోనే రోగాల నివారణలో కీలకమని ప్రవేశికలో ఉందన్నారు. అయితే నాటి అభ్యాసం నేడు లేదన్నారు. జాతీయ సమ్మేళానాన్ని పురస్కరించుకుని విశిష్ట సేవలు అందించిన 45 మంది వైద్యులకు సత్యసాయి ధన్వంతరి అవార్డులను ఆంధ్రప్రదేశ్ మంత్రి కామినేని శ్రీనివాస్, కర్ణాటక మంత్రి రమేష్‌కుమార్, ట్రస్టు సభ్యులు రత్నాకర్, ప్రసాదరావు చేతుల మీదుగా ట్రస్టు సభ్యులు మోహన్, వైద్యులు అమరనాథ్ సఫయా, సోమరాజు, నరసింహులు, వసుంధరదేవి, ఇందిరప్రభ, సుందరేశన్, నీలం దేశాయిలకు అందజేశారు. తర్వాత పూర్ణ చంద్ర ఆడిటోరియంలో ప్రముఖ వైద్యులంతా నేటి ప్రపంచంలో అందుతున్న వైద్యసేవలను వివరించారు. సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఆదివారం ముగింపును పురస్కరించుకొని పులువురు వైద్య ప్రముఖులు ప్రసంగించనున్నారు.



జలాశయాన్ని పరిశీలిస్తున్న మంత్రి సునీత

పేరూరు ప్రాజెక్టు పరిశీలన

రామగిరి, న్యూస్‌టుడే: పెన్నానదిపై పేరూరు వద్ద నిర్మించిన అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును మంత్రి సునీత శనివారం మైనర్ ఇరిగేషన్‌శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డ్యామ్‌పైకి ఎక్కి యంత్రాలను పరిశీలించారు. యంత్రాలు తుప్పుపట్టకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. యంత్రాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. పరిసరాలను పరిశీలించి డ్యామ్ అంతర్భాగం, ప్రధాన కాలువలపై ఉన్న కంపచెట్లను తొలగించాలని సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా డ్యామ్‌ను చూసివెళ్లారని, డ్యామ్‌కు నీరిస్తే ప్రత్యక్షంగా 1,047 ఎకరాలకు, పరోక్షంగా మరో 25 వేల ఎకరాలకు లబ్ధిచేకూరుతుందని చెప్పారు. అనంతరం స్థానిక రైతులు అక్కడికి రావడంతో వారితో మాట్లాడారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ నారాయణనాయక్, డీఈ మహేశ్వర్‌రెడ్డి, ఏఈ రవికుమార్, ఎంపీపీ ఆంజనేయులు, తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, తెదేపా మండల కన్వీనర్ సుబ్బరాయుడు, పేరూరు ఆయకట్టు ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, సర్పంచి ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఎఫ్ రోడ్డులో పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

వేంకటేశా.. గోవిందా..!

ముగిసిన ఏడుశనివారాల వ్రతం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీనివాసా గోవిందా.. శ్రీవేంకటేశ గోవిందా... అంటూ భక్తుల నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. శ్రావణ మాసం ఆఖరి శనివారం వేంకటేశ్వరుని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వందలాది మంది భక్తులు మూలవిరాట్టులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. విశేషాలంకరణ మధ్య దేవేరులకు అష్టోత్తర నామావళి, కుంకుమార్చనలు చేశారు. నగరంలోని పలు ఆలయాల్లో జరుగుతున్న ఏడు శనివారాల వ్రతాలు ముగిశాయి. గత ఏడువారాలుగా మహిళలు భక్తిశ్రద్ధలు, నియమనిష్టలతో వ్రతమాచరించారు. ఏడు వారాలపాటు ఏడు కథలను తెలుపుతూ ఆలయ అర్చకులు వ్రతాలు నిర్వహించారు. రామ్‌నగర్, హౌసింగ్‌బోర్డు, ఆర్‌ఎఫ్‌రోడ్డులలోని ఆలయాల్లో వ్రతాలు ముగిశాయి. కొత్తూరు అమ్మవారిశాలలో శనివారం వ్రతమాచరించారు.



కొత్తూరు అమ్మవారిశాలలో వ్రతమాచరిస్తున్న మహిళలు

పుస్తక పఠనంతో జ్ఞాన సముపార్జన



మాట్లాడుతున్న కలెక్టరు వీరపాండియన్

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో చదువు ఎదుగు కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు విశ్వవిద్యాలయాల్లోనూ అమలు చేయాలని నిర్ణయించాం. బతుకు పాఠాలు నేర్వాలంటే కచ్చితంగా పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కలెక్టరు వీరపాండియన్ పేర్కొన్నారు. నగరంలోని రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న చదువు-ఎదుగు కార్యక్రమంపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు మంచి పుస్తకం కోరితే అది ఎక్కడున్నా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో కేవలం బట్టీ విధానం మాత్రమే ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బతుకు పాఠాలు నేర్పుతున్నారన్నారు. బాహ్య ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే అన్ని అంశాల్లో అవగాహన తప్పనిసరి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని బిడ్డలు పేద వారే.. కానీ చదువులో మాత్రం ప్రతిభావంతులని గుర్తు చేశారు. పుస్తకం చదవడంతోపాటు విశ్లేషిస్తే మరిన్ని విషయాలపై అవగాహన వస్తుందన్నారు. ప్రతి నెలా 3వ గురువారం 3.30 నుంచి 4.45 వరకు పుస్తక పఠనం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఏ పథక అధికారి సుబ్రహ్మణ్యం, గ్రంథాలయసంస్థ ఛైర్మన్ గౌస్ మొయిద్దీన్, ఎస్ఎస్ఏ సీఎంఓ ఆనంద్‌బాబు, ఐఈడీ కోఆర్డినేటర్ రవినాయక్, అలెస్కో బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

విలువలు నేర్చుకున్నా

స్వరాజ్యం మా జన్మహక్కు అనే పుస్తకాన్ని చదివా. అందులో ఎన్నో అంశాలు నేర్చుకున్నా. పాఠ్యపుస్తకంలో లేని అంశాలపై అవగాహన ఏర్పడిందని కేఎస్ఆర్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని అనూష తెలిపింది. ముఖాముఖిలో భాగంగా ఆవిద్యార్థిని మాట్లాడుతూ విలువలతో పాటు దేశభక్తి గురించి పుస్తకంలో ప్రస్తావించారన్నారు. ఆ విషయాలను తోటి విద్యార్థులతో చర్చించినట్లు పేర్కొంది.